# నేడు క్రికెట్ సందడి...!

### విశాఖ స్టేడియం వద్ద భారీ బందోబస్తు-నగరానికి చేరుకున్న క్రికెటర్లు-ప్రాక్టీస్ షురూ

### ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి




**విశాఖపట్నం, మార్చి 30, మేజర్‌న్యూస్:** క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ మ్యాచ్‌కు మరికొద్ది సమయమే ఉంది. ఆదివారం ఢల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనున్న మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఇప్పటి నుంచే పడిగాపులు కాస్తున్నారు. చాలా కాలం తర్వాత ధోనీ కూడా వస్తుండడంతో ఈ మ్యాచ్‌కు ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ఇప్పటికే ఇరుజట్ల ఆటగాళ్లు విశాఖ చేరుకుని ప్రాక్టీస్‌కు సిద్ధమయ్యారు. మ్యాచ్‌కు సంబంధించి బీసీసీఐ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఏసీఏ కార్యదర్శి ఎస్సార్ గోపీనాథ్‌రెడ్డి ఇప్పటికే వెల్లడిరచారు. విశాఖలో డాక్టర్ వైఎస్సార్ మిగతా 2లో



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
ఆదివారం 31-3-2024 పేజీలు 17
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

# గంటా కి సెంటిమెంటు వర్తిస్తుందా..?



### రెండోసారి పోటీ చేస్తున్న 'భీమిలి'లో గెలుపు సాధ్యమా..!

### సెంటిమెంట్ కి ఇదో పరీక్ష

పి. ఏ. రావు
(సూర్య బ్యూరో - విశాఖపట్నం)

ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో రెండో సారి పోటీ చేయడం అలవాటు లేని గంటా శ్రీనివాసరావు తన సెంటిమెంట్ కి విరుద్ధంగా రెండో సారి పోటీ చేస్తున్నారు. మరి ఆయన గెలుస్తారా...? అనే అంశంపై రాజకీయ వర్గాల్లో చ ర్చ జరుగుతుంది.నియోజకవర్గం ఎక్కడైనా... పార్టీ ఏదైనా... పోటీ చేసి గెలిచి చూపించడం ఆయన స్టైల్... ఒక్కసారి పోటీ చేసిన నియోజకవర్గంలో ఆయన తిరిగి పోటీ చేయరు. అలాంటి ఆయన ఈసారి రెండోసారి పోటీ చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన భీమిలి నియోజక వర్గం నుంచి మళ్లీ 2024 ఎన్నికల బరిలోకి దిగారు. గంటా సీటు విషయంలో చివరివరకు ఉత్కంఠ సాగినప్పటికీ చివరి నిమిషంలో టిడిపి అధిష్టానం భీమిలి స్థానానికి గంటా శ్రీనివాసును ప్రకటించింది. దీంతో ఆయన సెంటిమెంట్ కు బ్రేక్ పడింది. ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలోనే రెండోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**నిత్య విజయహో...!**

'గంటా శ్రీనివాసరావు'.... ఉత్తరాంధ్రలో ఈ పేరు వినని వారు,తెలియని వారు ఉండరంటే మిగతా 2లో

## రాజకీయాలకు ఇక సెలవు

### మాజీ మంత్రి బండారు ఆవేదన



**పరవాడ,మార్చి 30, మేజర్‌న్యూస్ :** తన 43 ఏళ్ల రాజకీయ జీవితానికి ముగింపు పలుకుతున్నానని మాజీ మంత్రి బండారు సత్యనారా యణ మూర్తి ప్రకటించారు. ఈ మేరకు శనివారం మండలంలో గల వెన్నెల పాలెంలో ఉన్న మాజీఎమ్మెల్యే బండా రు ఇంటి వద్ద పెందుర్తి నియో జకవర్గం నాయకులు కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మిగతా 2లో

## టీడీపీ అధికారంలోకి వస్తే గండి బాబ్జికి మంచి గుర్తింపు

### అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ సభలో శ్రీ భరత్



**విశాఖపట్నం, మార్చి 30, మేజర్‌న్యూస్ :** టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గండి బాబ్జి కి మంచి గుర్తింపు ఉంటుందని టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ మిగతా 2లో

### ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

### అధికారులతో సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్



**విశాఖపట్నం, మార్చి 30, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సజా వుగా, విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలని సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ కె. మోహన్ అధికారి జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ నోడల్ అధికారులతో శనివారం మిగతా 3లో

## పోలింగ్ రోజు టైమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యం

### పోలింగ్ సమయంలో చిన్న పొరపాటు కూడా జరగకూడదు: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**బొబ్బిలి మార్చి 30: మేజర్ న్యూస్:**ఎన్నిక జరిగే రోజు టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఉదయం మిగతా 2లో

## వంశీకృష్ణకే విశాఖ దక్షిణ టిక్కెట్

### నిర్ధారణకు వచ్చిన జనసేన



**విశాఖపట్నం, మార్చి 30, మేజర్‌న్యూస్ :** వంశీ కృష్ణకే విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ నిర్ధారణైంది. ఈ మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కూడా సాయంత్రానికి అధీకృతంగా ప్రకటించ నున్నారు. విశాఖ ప్రజలకు వంశీకృష్ణ సుపరిచితులే. అధికార వైసీపీలో ఆయన మిగతా 2లో

## ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలి

### 91వ వార్డులో ఆడారి ఆనంద్ విస్తృత ప్రచారం



**విశాఖపట్నం, మార్చి 30, మేజర్‌న్యూస్ :**విశాఖ పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ మిగతా 2లో

## మేలు చేసిన జగన్నను, దాసన్నను గెలిపించండి

### - ధర్మాన కృష్ణ చైతన్య- ఫుల్ జోష్‌లో సారవకోట -వైసీపీక్యాడర్



**నరసన్నపేట/ సారవకోట మార్చి 30,మేజర్ న్యూస్:** ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన మన సున్న ముఖ్యమంత్రి జగనన్నను, వ్యక్తిత్వం కలి గిన మంచి మనిషి మిగతా 3లో

## గంటా'కి సెంటిమెంటు వర్తిస్తుందా..?

మొదటిపేజీ తరువాయి

అతిశయోక్తి కాదు. ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం ప్రజల్లో ఉన్న వ్యక్తి. ఈయన 1999 లో తెలుగుదేశం పార్టీలో చేరి తొలిత అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. అనంతరం2004 లో చోడవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పట్లోనే ప్రజారాజ్యం పార్టీ రావడంతో మెగాస్టార్ చిరంజీవి పై అభిమానంతో గంటా పిఆర్పి లో చేరారు. 2009 లో పి ఆర్ పి నుంచి అనకాపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి మళ్లీ గెలుపొందారు. ఇక్కడ ఆయనకు మరో అంశం కలిసొచ్చింది. పిఆర్పి కాంగ్రెస్లో విలీనం కావడంతో పిఆర్పి కోటాలో రాష్ట్ర మంత్రి అయిపోయారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ఉనికిని కోల్పోవడంతో గంటా తిరిగి సొంతగూటికి చేరారు. టిడిపి తరపున భీమిలి టికెట్టు సాధించి 2014లో మళ్లీ ఎమ్మెల్యే అయిపోయారు. అంతేకాకుండా చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కూడా సంపాదించారు. తిరిగి 2019 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే అప్పుడు టిడిపి అధికారంలో లేనందున ఎమ్మెల్యే గానే ఉండిపోయారు.

**పట్టు పట్టి సాధించారు...**

టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పట్టు పట్టు సాధించారు. ఆయన పట్టు పట్టడంతోనే భీమిలి బెర్తు ఖరారైంది. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంలో బొత్స సత్యనారాయణ పై పోటీ చేయాలని అధిష్టానం ఆదేశించినప్పటికీ గంటా ససేమిరా అనడంతో టిడిపి అధినేత చంద్రబాబు భీమిలికే గంటాను ఖాయం చేశారు.

**సెంటిమెంట్ ఓ ఛాలెంజ్...**

సెంటిమెంట్ క్య విరుద్ధంగా గంటా శ్రీనివాస్ ఈసారి పోటీకి దిగారు. ఆ సెంటిమెంట్ కి గంటా ఛాలెంజ్ విసిరారు. పోటీ చేసిన నియోజకవర్గంలో తిరిగి పోటీ చేయని గంటా శ్రీనివాసరావు గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన భీమిలి నియోజకవర్గం లోని రెండోసారి పోటీ చేస్తున్నారు. ఎన్నికల మేనేజ్మెంట్లో చాణక్యుడైన గంటా శ్రీనివాస్ రెండోసారి నెగ్గుకొస్తారా.... అన్నదే ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

## రాజకీయాలకు ఇక సెలవు

మొదటిపేజీ తరువాయి

బండారు మాట్లాడుతూ తనకు రాజకీయ భిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లనని అన్నారు .తనకు రాజకీయంగా ఎంతో సహకరించిన ప్రతి నాయకుడికి తన అభివాదం తెలుపుతున్నానని అన్నారు. ఇకపై రాజకీయాలనుండి విశ్రాంతి తీసుకుని ప్రశాంత జీవితం గడుపుతానని ప్రకటించారు. మరోవైపు తనను నమ్ముకున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు అవసరమైతే సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని ప్రకటన చేశారు. బండారు మాట్లాడుతూ తనతో ఇంతకాలం నడిచిన నాయకులు కార్యకర్తలు రుణం తీర్చుకోలేని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు .ఇటీవల పెందుర్తి నియోజకవర్గం లో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని భావించిన బండారుకు జనసేనతో తెలుగుదేశం పార్టీ పొత్తు కారణంగా పెందుర్తి నియోజకవర్గం సీటు జనసేన పార్టీకి వెళ్లడంతో బండారు తన సీటు కోసం చివరి వరకు పోరాటం చేశారు .అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించకపోవడంతో కినుక వహించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన బండారు వి శాఖలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు . పెందుర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తాను రాజకీయ నుండి వెలుగుతానని చెప్పడానికి కొన్ని రోజులుగా అంటూ నేడు ప్రకటన చేశారు. మరోవైపు తన ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే సాధారణ కార్యకర్తగా ఉంటానని అంటూ తన పార్టీ మారుతానని ఆరోపణలను తాను ఖండిస్తున్నానని అన్నారు. తన జీవితం తెలుగుదేశం పార్టీకే అంకితం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం తన సేవలు గుర్తించకపోవడంతో ఈ విధమైన నిర్ణయం తీసుకున్నానని అన్నారు. భవిష్యత్తులో నాయకులు కార్యకర్తలు కు అండగా ఉంటూ వారి సూచనలు సలహాలకు తగిన విధంగా స్పందిస్తానంటూ సమావేశాన్ని కొనసాగించారు. బండారు పెట్టిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు కార్యకర్తలు బండారు రాజకీయాల నుండి వైదొలగకుండా రాజకీయాల్లో ఉంటూనే ప్రజలకు సేవ చేయాలని ఈ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేయాలని అంటూ వారు కూడా ఆవేదన చెందారు .బండారు కృషితోనే పూర్వం పరవాద నియోజకవర్గం ,ప్రస్తుత పెందుర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఈ అభివృద్ధిని ప్రజలు గుర్తుంచుకుని ఉంటారని అన్నారు.

## వంశీకృష్ణకే విశాఖ దక్షిణ టిక్కెట్

మొదటిపేజీ తరువాయి

అనేక పదవులు అధిరోహించారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. అయితే వివిధ కారణాలతో ఇటీవల ఆయన వైసీపీని వీడి జనసేనలో చేరారు. తొలి నుంచీ వంశీకి విశాఖ దక్షిణ టిక్కెట్టే అనుకున్నా..ఆ తర్వాత మారుద్దామని భావించారు. అయితే అనేక సమీకరణాల అనంతరం వంశీకృష్ణ పేరునే ఎట్టకేలకు ఖరారు చేశారు. దీంతో ఆయన వర్గీయులంతా ఆనందోత్సవాల్లో తేలియాడుతున్నారు.

# పోలింగ్ రోజు టైమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

నుంచే పోలింగ్ ప్రక్రియ వేగంగా జరిగిలా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఒక్క తప్పు కూడా దొర్లకుండా, ఎటువంటి పొరపాటు చేయకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని, ఎక్కడా రీపోల్‌కు అవకాశం ఇవ్వకూడదని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఒలతోపాటు ఏపివోలు కూడా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గాల్లోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. శిక్షణ తీరును, పిఒలు, ఏపిఒల అవగాహనా స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే, ఈ సారి కొన్ని నిబంధనలు మారాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. పిఒలకు అందరి విధులపైనా అవగాహన ఉండాలన్నారు. రీ పోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఏమాత్రం పొరపాటు జరిగినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. నెమ్మదిగా జరిగితే, ఆ తరువాత పలు సమస్యలు వస్తాయని, ప్రక్రియ ముగియడానికి కూడా ఆలస్యం అవుతుందని చెప్పారు. ఒక ఓటరు పోడియంలోకి వెళ్లి ఓటు వేయడానికి సుమారు 7 సెకండ్లు పడుతుందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఇతర పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. ప్రతిచోటా మాక్ పోల్ నిర్వహణ తప్పనిసరి అని, అది జరగకపోతే పోలింగ్ రద్దయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఉదయం 5.45 కల్లా మాక్ పోలింగ్ పూర్తి కావాలని ఆదేశించారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి పిఒతోపాటు మరో నలుగురు సిబ్బందిని కేటాయిస్తామన్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట మాత్రమే అదనంగా మరొకరిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులను మాత్రమే ఎన్నికల విధులకు వినియోగిస్తామని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించబోమని చెప్పారు. పోలింగ్ ఏజెంట్లుగా ఉద్యోగులు, వాలంటీర్లు ఉండకూడదని చెప్పారు. సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పోలింగ్ ఏజెంట్లుగా ఉండొచ్చని, అయితే ఆ నియోజకవర్గ పరిధిలోనే వారి ఓటు ఉండాలని సూచించారు. విధి నిర్వహణ సమయంలో హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరికీ మొత్తం మూడు విడతల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పిఒ లు ఫారం 17 సి, పిఒ డైరీ, పిఒ రిపోర్ట్, పిఒ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కోరారు. ఛాలెంజ్ ఓటు, టెండరు ఓటు గురించి కలెక్టర్ వివరించారు.

## నేడు క్రికెట్ సందడి..!

మొదటిపేజీ తరువాయి

ఏసీఏ-వీడీసీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 31న ఓ మ్యాచ్ జరగనుండగా, ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్-కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మరో మ్యాచ్ జరగనుంది. స్టేడియంలో చేపట్టిన వివిధ పనుల్ని కూడా నిర్వాహకులు పరిశీలించారు. వీక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పోలీసు అధికారుల సహకారంతో అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఏసీఏ అధ్యక్షులు శరత్ చంద్రారెడ్డి నాయకత్వంలో నాలుగేళ్లలో మ్యాచ్‌ల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో అద్భుత విజయాలు సాధించడం వల్లే విశాఖకు ఐపీఎల్ మ్యాచ్‌లు కేటాయించారని గోపీనాథ్ రెడ్డి చెబుతున్నారు. విశాఖ ప్రత్యేకమైన ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌ల ద్వారా ఇనుమడిరప చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. బీసీసీఐ ర్యాంకింగ్స్ నివేదికలో ఇక్కడ మ్యాచ్‌లు ఆడిన క్రికెటర్లు ఇచ్చిన నివేదిక ప్రకారం బీసీసీఐ ఏసీఏకు అవకాశాలు ఇస్తుందన్నారు. ఏసీఏ ఆధ్వర్యంలో అన్ని రకాల వసతులు, క్రీడాకారులకు మ్యాచ్ నిర్వహణ సిబ్బందికి అందించడంలో మంచి ప్రశంసలు అందాయన్నారు.

**భారీ బందోబస్తు**

మ్యాచ్‌ల నిర్వాహణకు పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. మూడు జిల్లాల నుంచి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అదనపు సిబ్బందిని రప్పిస్తున్నారు. శనివారం సాయంత్రం 5నుంచి 8గంటల మధ్య ప్రాక్టీస్ మొదలు కానుంది. అదే విధంగా సాయంత్రం 6నుంచి 9గంటల మధ్య సీఎస్‌కే జట్టు కూడా ప్రాక్టీస్‌కు దిగనుంది. సాయంత్రం ఐదు గంటలకే తొలి బ్యాచ్ క్రికెట్ స్టేడియానికి రానుందని నిర్వాహకులు తెలిపారు.

**టిక్కెట్ల కోసం పడిగాపులు**

31వ తేదీ నాటి మ్యాచ్ కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విక్రయించినా కేవలం గంట వ్యవధిలోనే సోల్డ్ అవుట్ అని వచ్చేసింది. టిక్కెట్లు దక్కించుకున్న వాళ్లంతా రీడీమ్ కోసం స్టేడియాల వద్దకు వెళ్లారు. దక్కని వాళ్లంతా నిరాశ చెంది ఆఫ్‌లైన్ కోసం వేచి చూశారు. శనివారం ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు విక్రయిస్తున్నారని తెలుసుకున్న క్రీడాభిమానులు స్టేడియాల వద్దకు పరుగులు తీశారు. అయితే నెత్తిన ఎర్రటి ఎండ తగులుతున్నా నిర్వాహకులు పట్టించుకోలేదని క్రికెట్ లవర్స్ గగ్గోలు పెట్టారు.

### టీడీపీ అధికారంలోకి వస్తే

## గండి బాబ్జికి మంచి గుర్తింపు

మొదటిపేజీ తరువాయి

అన్నారు. టిడిపి అధ్యక్ష పదవి బాధ్యతలను శనివారం పార్టీ కార్యాలయంలో గండి బాబ్జి స్వీకరించారు. టిడిపి నేతలు గండి బాబ్జితో ప్రమాణం చేయించి అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ భరత్ మాట్లాడుతూ టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన గండి బాబ్జి కి అభినందనలు తెలిపారు. కార్యకర్తలను నిత్యం ప్రోత్సహించే వ్యక్తి గండి బాబ్జి అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతో పాటు మెజారిటీ భారీ ఎత్తున సాధించడమే టీడీపీ లక్ష్యమన్నారు. మహిళలు ఎక్కువగా రాజకీయాలలోకి ఆహ్వానించాలని సూచించారు. గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అరాచక పాలనను ఎదిరించి నిలబడ్డామన్నారు. టీడీపీ, జనసేన ,బీజేపీ కూటమి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖ పార్లమెంట్ స్థానంతో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ నన్ను విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు చంద్రబాబు, లోకేష్ లకు ధన్యవాదాలు చెబుతూ నాపై పెట్టిన బాధ్యత కు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో లో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ మంత్రి భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి గణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బుదుమూరు గోవింద్ , తమ్మిన విజయ్ కుమార్, సర్వసిద్ధి అనంతలక్ష్మి , పలిశెట్టి తాతాజీ తదితరులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీఓలు బి.సాయిశ్రీ, ఎవి సూర్యకళ, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రచార జోరు పెంచారు. జీవీఎంసీ 91వ వార్డు పాత గోపాలపట్నంలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలంటూ ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌నే గెలిపించుకోవాలన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే తొలిస్థానంలో ఉండేటట్టు చేస్తానని హామీ ఇచ్చారు. జీవీఎంసీ కో%--%ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, ఆ నియోజకవర్గ ఎన్నికల ఎన్నికల పరిశీలకులు పేడాడ రమణ కుమారితో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1 నుంచి పది మూల్యాంకనం

### జిల్లా కలెక్టర్ చొరవతో తొలిసారిగా పది మూల్యాంకన

### డి. ఇ. ఓ పి.బ్రహ్మాజీ

పాడేరు, మార్చి 30,మేజర్ న్యూస్ :రేపటి నుండి (1.4.24) జిల్లా కేంద్రంలో పది పరీక్షా పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పది మూల్యాంకన ఏర్పాట్లను సహాయ సంచాలకులు వినయ్ మోహన్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ శశి కుమార్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత వారి చొరవతో మొట్టమొదటి సారిగా జిల్లాలో పది మూల్యాంకన జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో 25 జిల్లాలలో మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడానికి ప్రభుత్వం నిర్దేశించిందని జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామ రాజు జిల్లాలో పది మూల్యాంక చేపట్టాలని కోరగా స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఐదు సబ్జెక్టుల పది జవాబు పత్రాల మూల్యాంకన చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ మూల్యాంకన నిర్వహించడానికి రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేటు విద్యార్థులకు సంబంధించిన 90 వేల జవాబు పత్రాలను కేటాయించారని



చెప్పారు. మూల్యాంకున కు 520 మంది ఉపాధ్యాయులను, సిబ్బందిని కేటాయించారని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వారి ఆదేశాల మేరకు మూల్యాంకన కేంద్రంలో తాగునీరు సదుపాయాలు, వైద్య సౌకర్యం ఏర్పాటు చేసామని స్పష్టం చేసారు. మూల్యాంకన కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామని చెప్పారు. పారదర్శకంగా మూల్యాంకననిర్వహిస్తామని అన్నారు.

### గురుకుల పాఠశాలలు, ప్రవేశాల కొరకు

## ఏప్రిల్ 5 వరకు గడువు పెంపు

భీమునిపట్నం, మార్చి 30, మేజర్ న్యూస్ : ఆం.ప్ర. గురుకుల విద్యాలయాలలో వచ్చే విద్యా సంవత్సరం 2024-25 నకు, 5 వ తరగతి, 6,7,8 తరగతులలో మిగిలివున్న ఖాళీలు మరియు మొదటి సంవత్సరం ఇంటర్ మరియు డిగ్రీలలో ప్రవేశముల కొరకు ఏ.పి. ఆర్. ఎస్. సి ఎ టి-2024 మరియు ఏ. పి. ఆర్ జె. %d% డీసీ సెట్ -2024 ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు తేది: 31/03/2024 నుంచి 05/04/2024 వరకు పొడిగించడమైనది. ఆసక్తి %d% అర్హత గల అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా 05/04/2024 లోపు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని కోడి రాంబాబు, ప్రిన్సిపాల్ %d% డిస్ట్రిక్ట్ కో -ఆర్డినేటర్, విశాఖపట్నం జిల్లా వారు తెలిపారు. తేది 05/4/2024 తరువాత గడువు పొడిగించబడదని ప్రిన్సిపాల్ రాంబాబు తెలిపారు.

### సీనియర్ నాయకుల మద్దతు కోరిన ఎంపి అభ్యర్థి రమేష్



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు, పెద్దలు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావును లక్ష్మీనారాయణ నగర్ లోని వారి ఇంటికి వెళ్లి దాడి వీరభద్రరావుతో పాటు పీలా గోవింద్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కూటమి ఉమ్మడి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ కోరారు. అలాగే ఇరువురి మధ్య ఉత్తరాంధ్ర, అనకాపల్లి పార్లమెంట్ అభివృద్ధి గురించి, రాష్ట్ర రాజకీయాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. అనకాపల్లి ఎంపీ గా గెలవడానికి తమ పూర్తి మద్దతును దాడి వీరభద్రరావు , పీల గోవింద్ సత్యనారాయణలు ప్రకటించారు. అనంతరం ఎంపి అభ్యర్థికి ఇరువురి అభిమానులు వారి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14ఏళ్ల బాలుడికి కరోనా

### విశాఖ కేజీహెచ్‌లో మృతి



**విశాఖపట్నం, మార్చి 30, మేజర్‌న్యూస్ :** విశాఖలో మళ్లీ కరోనా కలకలం రేపింది. కీళ్లవాపు జబ్బుతో బాధ పడుతున్న ఓ బాలుడ్ని మృత్యువాత పట్టించేసింది. విశాఖ జిల్లాకు చెందిన 14ఏళ్ల బాలుడు అనారోగ్యంతో ఈ నెల 28న కేజీహెచ్‌లో చేరాడు. మెడిసిన్%--%3 విభాగంలో ఆయనకు వైద్యులు చికిత్స ప్రారంభించారు. క్రమంగా బాలుడి అవయవాలు కూడా పని చేయడం మానేశాయి. ఈ నెల 29న బాలుడికి కోవిడ్ పరీక్ష నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. దీంతో వైద్యులు అప్రమత్తమై ల్యాబ్‌ను కూడా ఆశ్రయించారు. అనంతరం శుక్రవారం సాయంత్రం ఆ బాలుడు మృతి చెందాడు. కోవిడ్‌పై అప్రమత్తంగా ఉండాల్సిందేనని వైద్యులు చెబుతున్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న సీఎం రమేష్ దంపతులు



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి బిజెపి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్, శ్రీదేవి దంపతులు తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్, దాడి జైవీర్ ఆధ్వర్యంలో శనివారం అనకాపల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి స్వాగతం పలికి సాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎండలు..సుర్రుమంటున్నాయ్



దేవరాపల్లి, మార్చి 30 మేజర్ న్యూస్ : మార్చి నెలాఖరులో ఎండలు ..సుర్రుమంటున్నాయ్. ఒక్కసారిగా మండల పరిసర ప్రాంతాల్లో వేడి వాతావరణం కనిపించింది. పెరిగిన ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు మొదలయ్యాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండలు సుర్రుమనడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి.గత రెండు మూడు రోజులు నుంచి వడగాల్పుల ప్రభావం పెరుగుతూ వస్తుంది. ఎండతోపాటు ఒక్క పోత ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

### సినీ హీరో సుమన్‌తో ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ శనివారం సినీ హీరో సుమన్ ను తాళ్ళపాలెం జంక్షన్ లో గల ఒక ప్రైవేట్ హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈయన వెంట కశింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మండల నాయకులు కలగా గున్నయ్య నాయుడు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

మొదటిపేజీ తరువాయి

ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఆయా నోడల్ అధికారుల సమక్షంలో ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లు, తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేన్ పవర్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ఈవీఎంల మేనేజ్మెంట్ తదితర ప్రక్రియల్లో చురుగ్గా ఉండాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 04వ తేదీన తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ జరుగుతుందని, 5,6,7వ తేదీల్లో సిబ్బంది కేటాయింపు కూడా జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 10, 12వ తేదీల్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిన ఎన్నికల సిబ్బందికి తొలి విడత శిక్షణ కూడా మొదలవుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఆయా నోడల్ అధికారుల సమక్షంలో చేయాల్సిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇదే క్రమంలో ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు ఈ వారంలో అన్ని నియోజకవర్గాల వారినీ భాగస్వామ్యం చేస్తూ ఆర్.కె. బీచ్ లో సుమారు పదివేల మందితో మాక్ థాన్ నిర్వహించతలపెట్టామని ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమావేశంలో భాగంగా డీఆర్వో పేర్కొన్నారు. కలెక్టరేట్ కాంప్లెక్సులో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన అన్ని సెల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని సూచించారు.సమావేశంలో వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేలు చేసిన జగన్నను, దాసన్నను గెలిపించండి

మొదటిపేజీ తరువాయి

దాసన్న ను గెలిపించాలని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం సారవకోట మండలం కేలవలస , సత్రాం పంచాయితీలలోఎన్నికల ప్రచారం చేపట్టారు. మేమంతా జగనన్నతోనే ఉన్నామంటూ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారీగా సంఖ్యలో జనాలు పైకి వచ్చి జగనన్న పాటలకు డాన్స్ లు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనం గుండెల్లో కొలువైన జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జగనన్న ప్రభుత్వంలో మేలు జరిగిన వారందరూ... ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, దేవీ ప్రసాద్, వైస్ ఎంపీపీ గునుపురం రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, స్థానిక సర్పంచ్ లు తంగి రమణ, రావాడ భాస్కరరావు తోపాటు సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు , స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### చిక్కాలను మర్యాదపూర్వకంగా కలిసిన

## అంగూరి లక్ష్మీ శివ కుమారి



పాయకరావుపేట మార్చి 30 మేజర్ న్యూస్:జనసేన పార్టీ నుంచి ఇటీవలే వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి శనివారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోడపాటి గోవింద్, పులగల రాము తదితరులు పాల్గొన్నారు.

### 80 లీటర్ల నాటుసారాతో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

దేవరాపల్లి, మార్చి 30 మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఉన్న జీనబాదు గ్రామానికి చెందిన గాలి శ్రీనివాసులు,గురేపల్లి రాంబాబు అనే ఇద్దరు వ్యక్తులు 80 లీటర్ల నాటుసారాతో దేవరాపల్లి శారద నది వద్ద పట్టుబడినట్లు ఎస్ఐ డి. నాగేంద్ర శనివారం తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి చోడవరం రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆయన అన్నారు. నాటుసారా వంటకాలకు, అమ్మకాలకు పాల్పడిన వారు ఎంతటి వారికైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు

# సూర్య శ్రీకాకుళం

## పలాస వైసీపీ నుంచి టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

### శివాజీ, శిరీష ఆధ్వర్యంలో చేరికలు



**పలాస, మార్చి 30, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. వజ్రపుకొత్తూరు మండలం కొండూరు గ్రామంలో వైసిపి నుంచి టిడిపి లోకి 27 కుటుంబాలకు గౌతు శిరీష టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పలాస మండలం సుమ్మాదేవి గ్రామం నుంచి 30 వైసిపి కుటుంబాలు మాజీ మంత్రి గౌతు శివాజీ అధ్వర్యంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ కి ఓట్లు వేసి గెల్పించాం. గెలిపించిన మాకే స్థానిక నాయకలు తో ఇబ్బందులు పెట్టారు. అంతే కాకుండా ఎటు వంటి అభివృద్ధి చేయకపోవడం తో మేమంతా ఈ సారి వైసిపి ఓటమి దిశగా అడుగులు వేసేందుకు టిడిపి లో చేరాం అని తెలిపారు.రెయ్యి హమేశ్వరరావు, సానా సోమేశ్వర రావు, గర్తం జోగారావు, పసుపురెడ్డి పాపారావు, పైల విజయ్ కుమార్, సానా మాధవరావు, రెయ్య జోగారావు, గర్తం చిన్నారావు, మల్లేన జానకీరావు, రెయ్య పురుషోత్తం, పోతనపల్లి శ్రీను, చెల్లూరు వినోద్, మొట్టూరు రాజు, గర్తం ముఖిందరావు, బత్తిని చిరంజీవి, పోతనపల్లి లక్ష్మణరావు తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరుకులను మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణరావు, దువ్వాడ సంతోష్ కుమార్, కీలు నారాయణ,రెయ్య భాస్కర్, రెయ్య తిరుపతి రావు, గేదేల డిల్లేశ్వరరావు, శివంగి రాజారావు పాల్గొన్నారు.

# ఫీజు కోసం ఎండలో విద్యార్థులు

- అమానసంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు
- తరగతికి ప్రమోషన్ పేరుతో వేల రూపాయల ఫీజు
- పాఠశాల ఆవరణలోని పుస్తకాల విక్రయశాల



**పలాస, మార్చి 30, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందస్తుగా బడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.. ఇచ్చిన గడువులో పాఠశాల ఫీజు చెల్లించలేదని ఓ విద్యార్థిని మిట్ట మధ్యాహ్నం ఎండలో నిల్చోబెట్టిన పాఠశాల యాజమాన్యం. ఎండ తీవ్రతకు ఆ బాలుడుకి ఆరోగ్య సమస్యలు ఎదురైతే బాధ్యత ఎవరు వహిస్తారని తల్లిదండ్రులు, స్థానికులు వాపోతున్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లింపు చేయాలని విద్యార్థులను ఒత్తిడి చేస్తూ గంటల తరబడి ఎండల్లో నిలిపివేయడం పరిపాటిగా మారింది. ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపార పరంగా నిర్వహిస్తూ పాఠశాలలోనే పుస్తకాలను విక్రయిస్తూ, తరగతి నుండి తరగతికి ప్రమోషన్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయల డిమాండ్ చేస్తూ దోచుకుంటున్నారు. పర్యవేక్షించవలసిన విద్యాశాఖ అధికారులు ముడుపుల మాయాజాలంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకే సహకరిస్తూ ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నీతిగా పని చేస్తా

### విజ్ఞతతో ఓటెయ్యండి టిడిపి అభ్యర్థి రమణమూర్తి



**నరసన్నపేట, మార్చి 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో జయలక్ష్మి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగాటిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ గత ఐదు సంవత్సరాలు సంక్షేమం పేరుతో రాష్ట్రంలో భారీ దోపిడీ జరిగిందని, ప్రజాధనం దోచి వేయడానికి ప్రజలను మభ్యపెట్టి ఇసుక మద్యం ద్వారా అదనపు ఆదాయాల సంపాదించుకుంటూ, లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా మీ ఓటుతోబదులు చెప్పాలని విజ్ఞప్తి చేసిన రమణమూర్తి.చంద్రబాబు పాలనలో రాష్ట్ర అభివృద్ధికి, నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం అవినీతి తప్ప అభివృద్ధి జాడ లేని పాలన సాగించారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమయిందని ప్రజలు విజ్ఞులైన ఓటర్లు ఆలోచించి ఓటు వేయండి, నరసన్నపేట నియోజకవర్గం అభివృద్ధికి నీతిగా పనిచేస్తా టిడిపి జనసేన బిజెపి పార్టీలకు మద్దతు ఇవ్వండి. అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీకి వణుకు

- రాష్ట్ర పాలన గాడిన పడాలంటే కూటమి విజయం సాధించాలి
- వైసీపీ పాలనతో ప్రజల విసిగిపోయారు
- త్వరలోనే వైసీపీని ఇంటి పంపడం ఖాయం



**శ్రీకాకుళం, మార్చి 30, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల నుంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని, బీసీల పక్షపాతిగా చంద్రబాబు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని బీసీ డిక్లరేషన్‌తో వైసీపీ నాయకుల వెన్నులో వణుకుపుట్టిందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని వంబాయి కాలనీలోని నాయకులు కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలపై దాడులు చేసి సుమారు 300 మందికిపైగా బీసీల హత్యాకాండను వైసీపీ ప్రభుత్వం చేసిందన్నారు. బీసీ రక్షణగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చే దిశగా టీడీపీ కషి చేస్తుందని చెప్పారు. బీసీల సంక్షేమమే ధ్యే యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. బీసీ, ఎస్సీ, మైనారిటీ సంఘాలను వివిధ కులాల పేరుతో కార్పొరేషన్లను విడదీసి విధులు, నిధుల్లేని చైర్మన్లు ఇచ్చి సీఎం జగన్ పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. తమ హయాంలో ఆదరణ పథకం ద్వారా అనేక వృత్తి పరికరాలిచ్చి ఆర్థిక బలోపేతానికి కృషి చేశామన్నారు. చంద్రబాబు ప్రకటించిన తొలి విడత మేనిఫెస్టోతో వైసీపీ నాయకుల గుండెల్లో దడ మొదలైందన్నారు. రైతులు, మహిళలు, యువతకు పెద్ద పీట వేసిన పథకాలు చూసి వెన్నుల్లో వణుకు మొదలైందన్నారు. వైసీపీ పాలనలో జనం విసిగిపోయారని, పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన సీఎం జగన్‌ని ఇంటికి పంపేరోజు తొందర్లోనే ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో గాడిలో పెట్టాలంటే సీఎంగా చంద్రబాబు రావాలని ప్రతి తెలుగోడు బలంగా కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భవిష్యత్ గ్యారెంటీ

### దేశం పార్టీ ఇంటింటికి ప్రచారం



**మందస, మార్చి 30, మేజర్‌న్యూస్:** ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేట మండలం ఇసుకలపాలెం గ్రామంలో బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ సూపర్ 6 ఇంటింటి ప్రసారంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్ మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గోన్నారు. గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ని ఎమ్మెల్యేగా. బెందాళం అశోక్ మరియు శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడుని ఎంపీగా గెలిపించి తద్వారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న, యువత కు ఉద్యో గ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు గారు ముఖ్య మంత్రి కావాలని మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# బంకిలో వైసీపీ నేత కలమటరమేష్ పర్యటన



**కొత్తూరు, మార్చి 30, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం పొనుటూరు పంచాయితీ మారుమూల గ్రామం బంకి లో శనివారం వైసీపీ నేతలు కలమట రమేష్, కోపరేటివ్ డైరక్టర్ గార రాజుల నాయుడు తన అనుచరులు తో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మేము సిద్ధం మాబూతు సిద్ధం పేరుతో ఇంటింట ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ ను, పార్లమెంట్ అభ్యర్థి పేడాడ తిలక్ కు ఓట్లు వేసి అత్యధిక మెజారర్టీ తో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బోడసింగి గిరి పొనుటూరు వైస్ ప్రెసిడెంట్ చిన్నారావు ,డోల లోకేష్, వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రశాంత, సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**పార్వతీపురం, మార్చి 30, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నదే లక్ష్యంగా అవసరమైన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఇ వి ఎమ్ గోడౌన్ ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా, పటిష్టంగా నిర్వహించేలా ప్రతీ నియోజక వర్గంలో ఈ వి ఎమ్, వివి ప్యాట్ లపై శిక్షణ అందించనున్నామని అన్నారు. దీని కొరకు నియోజక వర్గ స్థాయిలో ఆరు ఈ వి ఎమ్ ల చొప్పున అందించనున్నామని తెలిపారు. ఈ వి ఎమ్ లపై ఎటువంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసి ఎన్నికలు సాఫీ గా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ వి ఎమ్ ల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అందరూ సహకారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**కంట్రోల్ రూమ్ పనితీరు పరిశీలన**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ పనితీరు, నిఘాను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ ద్వారా ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీలను పరిశీలించారు. జి పి ఎస్ సిస్టం తో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహనాలు ఉన్న ప్రదేశాల పర్యవేక్షణను, ప్రసార మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో



ప్రసారమౌతున్న కార్యక్రమాల్లో యాడ్ వర్స్ వార్తలపై నిఘా, సి – విజల్ ఫిర్యాదుల నమోదు, తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక,కంట్రోల్ రూం ఇన్ ఛార్జ్ అధికారి, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, టిడిపి, లోక్ సత్తా, జె ఎస్ పి రాజకీయ పార్టీ ప్రతినిధిలు జి .వెంకట నాయుడు, కె . పాపా రావు, పి.శ్రీనివాస్ రావు, ఇన్చార్జి డి అర్ ఓ జీ.కేశవ నాయుడు, తాసిల్దార్ కె.ఆనందరావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకట రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.రామ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ తవ్వకాలు వెంటనే నిలుపుదల చేయాలి

## : గిరిజన సంఘం

**సాలూరు, మార్చి 30, మేజర్‌న్యూస్:** సాలూరు మండలం గంజాయి భద్ర పంచాయతీ పరిధిలో మైనింగ్ తవ్వకాలు అనుమతులను వెంటనే రద్దుచేసి పనులు నిలుపుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు వసంతల సుందర్ రావు నాయకత్వంలో ఎగువ సెంబి గ్రామము వద్ద శనివారం ఉదయం నిరసన కార్యక్రమం చేసి ఒరిస్సా అధికారులను తవ్వకాలు జరిపిన కాంట్రాక్టర్లు గిరిజనులు అడ్డుకున్నారు వందల సంవత్సరాల నుండి గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం పొందుతున్నామని కుటియా పరిధిలో 21 గ్రామాలు ఉన్నాయని సుప్రీంకోర్టులో స్టాటస్కో ఉందని అన్నారు పీసా యాక్ట్ అమల్లో ఉందని గిరిజన అటవీ హక్కుల చట్టం క్రింద గిరిజనులు సాగు చేస్తున్న భూములకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాల మంజూరు చేసిందని ఏ విధముగా ఒడిస్సా ప్రభుత్వం అనుమతులు ఇచ్చారని అన్నారు న్యాయం జరిగినంత



వరకు పోరాటం చేసి గిరిజన హక్కులు సాధిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి గంజాయి భద్ర పగులు చెన్నూరు పట్టు చెన్నూరు పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసమే.. సూపర్ సిక్స్

## - ప్రచారంలో పాల్గొన్న భాజపా, జనసేన నాయకులు
## - బోనెలను బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**పార్వతిపురం రూరల్, మార్చి 30, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని పార్టీ మేనిఫెస్టోలో అధినాయకత్వం సూపర్ సిక్స్ పథకాన్ని ప్రవేశపెట్టిందని దాన్ని గమనించి ప్రజలు రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థి బోనాల విజయ్ చంద్రను గెలిపించాలని భాజపా మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస్ ప్రజలను కోరారు. శనివారం జనసేన, భాజపా నాయకులు తో కలిసి తెదేపా నాయకులు మండలంలోని పుట్టూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన నాయకులను మహిళలు అడుగడుగున హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. తెలుగుదేశం సిద్ధాంతాలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమేనని ,ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు వివరించారు. ప్రచారంలో భాగంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని జగన్ పాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా తెదేపాకు వారి మద్దతును ప్రకటిస్తున్నారని ఇది ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు గెలిపించి ప్రజాసేవ చేసుకునేందుకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రతి ఒక్కరి



రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. పుత్తూరు గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు.అలాగే మండలంలోని పులిగుమ్మి గ్రామంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .గ్రామస్తులు ఆహ్వానం మేరకు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గ్రామ కార్యకర్తలతో నాయకులతో మాట్లాడారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు ఉమ్మడి కూటమి నాయకులు తో పాటు తెదేపా మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, గొట్టాపు వెంకట్ నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్వతీపురం

## కాళ్ల పారాణి ఆరకముందే

# నవ వధువు మృతి



**సాలూరు, మార్చి 30, మేజర్‌న్యూస్:** కాళ్ల పారాణి ఆరకముందు వివాహము జరిగిన కొద్ది గంటలకే వధువు అఖిల 20 మృతి చెందింది వి వరాలు శుక్రవారం రాత్రి అఖిల అమ్మాయికి మక్కువ మండలం దబ్బ గడ్డ గ్రామములో వివాహము జరిగింది అనంతరము పెండ్లి కుమార్తె రాత్రి నిద్రించింది ఉదయం బంధువులు లేపగా పెండ్లి కుమార్తె కోమాలో ఉంది బంధువులు మక్కువ మొక్కువా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వచ్చారు డాక్టర్లు తనిఖీ చేసి సీరియస్‌గా ఉంది సాలూరు సిహెచ్ రిఫర్ చేశారు ప్రభుత్వ డాక్టర్ తనిఖీ చేయగా అమ్మాయి మార్గమధ్యంలో ప్రాణం పోయిందని చెప్పారు మక్కువ పోలీసులు కేసు నమోద దర్యాప్తు చేస్తున్నారు.

# దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు 12డి ఫారం



**పార్వతీపురం, మార్చి 30, మేజర్‌న్యూస్:** దివ్యాంగులు, 85 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజనలు ఇంటి వద్ద ఓటింగ్ సౌకర్యం కోసం ఫారం 12 డి ను సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అన్నారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓటింగ్ అంశంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఎన్నికల సంఘం ఓటర్లందరినీ బయటకు వచ్చి సంబంధిత పోలింగ్ ఓటు వేయమని ప్రోత్సహిస్తుందన్నారు. ఓటు వేయలేని శారీరక వైకల్యం లేదా వయస్సు పైబడిన ఓటర్లు సైతం ఓటు హక్కు వినియోగించు కావాలని భావించడం జరిగిందన్నారు. ఈ సౌకర్యం వినియోగించు కొను టకు దివ్యాంగులు, 85 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజనలు అర్హులని అన్నా రు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 సెక్షన్ 2 కింద సంబంధిత అధికారి ధృవీకరించిన దివ్యాంగుల సర్టిఫికేట్ (కనీసం 40 శాతం వైకల్యం కలిగి ఉండాలి) కలిగి ఉండాలని, ఫారం 12డి దరఖాస్తుతో పాటు దివ్యాంగుల అంగవైకల్య ధృవీకరణ పత్రం కాపీని జతచేయాలని వివరించారు. సీనియర్ సిటిజన్లు – 85 ఏళ్లు దాటిన ఓటర్లు. ఓటరు జాబి తా వివరాల్లో వయస్సు కలిగి, ఓటరు ఫారం 12డి ని సమర్పించాలని స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారి ధృవీకరించిన, అర్హులైన ఓటర్ల ఇళ్లను బీఎల్ ఓ సందర్శిస్తారని ఆమె చెప్పారు. నోటిఫికేషన్ వచ్చిన 5 రోజుల్లోగా ఓటరు నుండి ఫారం– 12డీని బి ఎల్ ఓ సేకరించి రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తారని అన్నారు. ఫారం– 12డిలో సరైన వివరాలు ఉన్న ఓటర్లందరికీ పోస్టల్ బ్యాలెట్ పేపర్ జారీ చేస్తారని, సూక్ష్మ పరిశీలకులతో పాటు పోలింగ్ అధికారుల బృందం ఫారం– 12డి దరఖాస్తులో పేర్కొన్న చిరునామా వద్ద ఓటర్లను సందర్శిస్తుందన్నారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె ఆదేశించారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌ల గుర్తింపులో పక్కాగా ఉండాలని అన్నారు. ఈ సమావే శంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ల శాఖ సహాయ సంచాలకులు కె కవిత, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి మరియు నోడల్ అధికారి కె శ్రీనివాస రావు, పర్యవేక్షకులు చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణంలో వంశీకృష్ణకి బ్రహ్మారధం

## అడుగుడుగునా హారతులు పట్టిన మహిళలు



విశాఖపట్నం, మార్చి 30, మేజర్ న్యూస్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం, 27వ వార్డు రామాటాకీస్, వినాయక నగర్, శ్రీనగర్, రెడ్డి హాస్పిటల్ ప్రాంతాల్లో తెలుగుదేశం జనసేన, భాజపా (ఉమ్మడి) అభ్యర్ధి వంశీ కృష్ణ ఎన్నికల ప్రచారం చేసారు. ఆ ప్రాంతాల్లో ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. స్వర్ణా%శీ%ద్రప్రదేశ్ రావాలంటే ఉమ్మడి ప్రభుత్వం రావాలి అన్నారు. ఆ ప్రాంతాల్లో ప్రజలు వంశీ కృష్ణకి బ్రహ్మారధం పట్టారు. అడుగుడుగునా హారతులు పట్టారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం చేసారు. ఈ ప్రచారంలో 29వ వార్డు జనసేన వార్డు అధ్యక్షులు సురేష్ బాబు, టీడీపీ వార్డు అధ్యక్షులు సత్యనారాయణ, గొలగాని వీరరావు (బుజ్జి), బీజేపీ వార్డు అధ్యక్షులు కుమార్ రాజా, బీజేపి ముఖ్య నాయకులు అత్తిలి శంకరరావు, , రాంకుమార్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు శివప్రసాద్ రెడ్డి, జీకే, టీడీపీ నాయకులు పొడుగు కుమార్, బుచ్చా రామిరెడ్డి , వానపల్లి ఫణి కుమారి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వార్డు అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2024 లో భీమిలి ఎమ్మెల్యేగా అవంతి విజయం



భీమునిపట్నం, మార్చి 30, మేజర్ న్యూస్ :భీమిలి జీవీఎంసీ 2.వ వార్డు ఇంఛార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి బ్యాంకు కోలనీ జరిగిన ఓ సమావేశం లో మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు మా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మీద చంద్రబాబు నాయుడు వచ్చిన ఇక్కడ అవంతి చేతిలో ఓటమి పాలవుతారు అన్నారు. భీమిలి ప్రజల మనస్సు దోచుకున్న ఎమ్మెల్యే గా అవంతి శ్రీనివాస్ ఉన్నారన్నారు. నియోజక వర్గం ప్రజలను గాలికి వదిలేసి ఇంట్లో కూర్చొనే ఎమ్మెల్యేలు కు ప్రజలు స్వస్తి పలుకుతారాన్నరు. కబ్జాలు, బ్యాంక్ కేసులు, ఉన్నవారిని ప్రజలు నమ్మరన్నారు. 2024 భీమిలి అవంతి శ్రీనివాస్ కి అఖండ విజయం సాధిస్తారు అన్నారు.

## నూకాంబిక ఆలయ ముఖద్వారం స్థాపన.



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయణం శిశిర ఋతువు పాల్గొనమాసం బహుళపక్షం పంచమిను పురస్కరించుకొని ఈ విశేష పర్వదినాన దేవాలయం పునర్నిర్మాణంలో ఘట్టంలో భాగంగా అమ్మవారి ముఖద్వారం స్థాపన కార్యక్రమం వేద పండితుల అసర్వచనాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ సహాయ కమిషనర్ బండారి ప్రసాద్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పల్లకిలో మోస్తున్న రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా పని చేయాలి

## సిపిఎం అల్లూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల



పాడేరు, మార్చి 30,మేజర్న్యూస్ :బిజెపి పల్లకిలో మోస్తున్న రాజకీయపార్టీ ల అభ్యర్థులను ఓడించాడమే లక్ష్యంగా సి పి ఎం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అల్లూరి జిల్లా సి పి ఎం పార్టీ కార్యవర్గ సభ్యులు బోనాంగి. చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు.శనివారం సిపిఎం పార్టీ మండల కార్యకర్తల సమావేశం పాడేరు సిపిఎం పార్టీ కార్యాలయంలో పాలికు లక్కు అధ్యక్షతన జరిగింది, ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ధ్వంచమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని అందుకే 370 అంటే జమ్మూ కాశ్మీర్లో స్వతంత్ర ప్రాతిపదికన ఉన్న 370 ఆర్టికల్ రద్దు చేసిందని. ఆ రద్దును దృష్టిలో పెట్టుకొని ఈ ఎన్నికల్లో 370 సీట్లే లక్ష్యంగా పనిచేస్తున్నారు, గిరిజన ప్రాంతంలో వెన్నుముకగా ఉన్న ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని 1/70 చట్టాన్ని రద్దు చేస్తాం అని చెప్పకనే జమ్ము కాశ్మీర్లో చెప్పిందని అదే ఈ గిరిజన ప్రాంతంలో జరిగితే అడ్డుకునేది ఎవరని ప్రశ్నించారు, అంతేకాకుండా సొంతంగా 400 ఎంపీ స్థానాలు ఈ ఎన్నికల్లో సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని బిజెపి చెబుతుందని, రాజ్యాంగాన్ని మార్చడం కాదని రాజ్యాంగాన్ని తీసేస్తారని అన్నారు. అందుకే ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే దేవుడు అనే నినాదంతో బిజెపి ముందుకు పోతుందని వివరించారు, ఈ ఎన్నికల్లో దేశంలో ఎన్ డి ఏ కూటమి బిజెపి అధికారంలోకి వస్తే 2029 ఎన్నికలు జరగవని దేశంలో అధ్యక్షతన పరిపాలన అమలు చేస్తారని అన్నారు, రాజ్యాంగాన్ని ఆ సంస్థలను నిర్వీర్యం చేయడమే కాకుండా ఆదిమ జాతి గిరిజనుల అడవులను అంబానీ ఆదరణలకు ప్రైవేటుపరం చేయటానికి అప్పగిస్తున్నారని ఇది ఎంత దుర్మార్గమైనటువంటి చర్య యావత్ గిరిజన సమాజం మేధావులు ఆలోచించాలని ఎంత నష్టం గిరిజనులకు జరగబోతుందో భవిష్యత్తు తెలుస్తుందని అన్నారు. ఉదాహరణకు 400 రూపాయలకే నరేంద్ర మోడీ అధికారంలో రాకుండా ముందు గ్యాస్ సబ్సిడీ వచ్చేదని సబ్సిడీ అంతా ప్రభుత్వమే చెల్లించేదని అధికారం వచ్చిన తర్వాత సబ్సిడీ మీ అకౌంట్లో వేస్తాం మీరు మొత్తం డబ్బులు కట్టి విడిపించు కోవాలని నెమ్మదిగా గ్యాస్ కస్టమర్లకు ఎక్కించారని ఇప్పుడు ఏ సబ్సిడీ పడుతుందో లేదో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఈ ఒక్క ఉదాహరణ ప్రజలకు ఈ బీజేపీ ఏం చేసిందో తెలీదా అని ప్రశ్నించారు, విడిపోయిన ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం బిజెపి చేసిందని పార్లమెంటు సాక్షిగా చేసిన చట్టాన్ని కూడా ధిక్కరించిందని అయినప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష మరియు వాటికి ప్రతిపక్ష పార్టీలు హెూల్సేల్గా బిజెపికి అమ్ముడుపోయాయని అందుకే సిపిఎం ఎర్రజెండా బలపరుస్తున్న ఎంపీ ఎమ్మెల్యేల అభ్యర్థులను గెలిపించి చట్ట సభలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు, ప్రతి సిపిఎం కార్యకర్త కాళ్లకు బలపం కట్టుకొని తిరగాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎల్ సుందర్రావు. చిట్టిబాబు, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలలో ఓటు వేసేందుకు దివ్యాంగులు, వృద్దులకు తగిన సౌలభ్యం

### -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి మార్చి 30, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో అర్హులందరూ వోటు హక్కు వినియోగించు కునేందుకు అవసరమైన సౌకర్యాలు, సౌలభ్యం కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సౌలభ్యం తప్పక వినియోగించుకునే విధంగా వృద్ధులు, దివ్యాంగులకు క్షుణ్ణమైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయా వర్గాలకు చెందిన అధికారులు, సంస్థల ప్రతినిధులు ఎన్నికల యంత్రాంగానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. 85 సం.లు నిండిన వృద్ధులు, పోలింగ్ బూత్ నకు వచ్చేందుకు వీలుకాని దివ్యాంగులు వారి ఇంటివద్దే వోటుహక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియకు ముం దుగా ఫారం-12డి బిఎల్వో ద్వారాదరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అయితే ఒకసారి అనుమతి పొందినట్ల యితే ఇంటివద్దే వోటు చేయవలసి వుంటుందన్నారు. దివ్యాంగులకు సహాయకుల విషయంలో కుడా ఇవే షరతులు వర్తిస్తాయని తెలిపారు. అయితే ఈ వోటింగ్ ప్రక్రియ వలన రహస్య వోటింగ్ కు భంగం కలుగదని వివరించారు. అంధుల సౌకర్యం కొరకు బ్రెయిలీ లిపిలో వుండే మోడల్ బ్యాలట్ పేపరు, ఒరిజనల్ బ్యాలట్ పేపరు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సహాయకుల విషయంలో రాజకీయ పార్టీల ప్రమేయం ఏమాత్రం వుండదన్నారు. ఈ విషయమై పి.వో.లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ ఏ హేమంత్, డి.ఈ.వో. ఎం.వెంకట లక్ష్మమ్మ , సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, దివ్యాంగ శాఖ ఎ.డి. జివిబి జగదీష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, ఎమ్.వి.ఎస్.ఎస్. అధ్యక్షులు పి.ఎస్.టి. పట్నాయక్, బిసిటి కార్యదర్శి బి.శ్రీరామమూర్తి, వి.సి.ఎ.పి. అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గందవరం వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

# వాలంటీర్లుపై కేసు నమోదుల

పద్మనాభం మార్చి30,మేజర్ న్యూస్: మండలంలో గందవరం గ్రామంలో ఇటీవల భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏడుగురు వాలంటీర్లు,ఒక కోపరేటివ్ బ్యాంకు అధికారిపై ఎంపిడిఒ శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ.జె.సురేష్ చెప్పారు. ఈ విషయంపై ఆయన అందించిన వివరాలు ప్రకారం గంగదవరం గ్రామ ఎన్నికల ప్రచారంలో ఎన్నిక నియమావళిని ఉల్లంగించి పాల్గొన్న వాలంటీర్లు కె.రమాకుమారి,పి.జగదీష,కె.శేఖర్, చిప్పడా లక్ష్మి, పల్లి ముత్యలనాయుడు,పిల్లి ముత్యాలు, కె.అప్పలరాజు,మజ్జివలస కోఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది గల్లా రామకృష్ణపై జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్.ఐ.సురేష్ చెప్పారు.

## స్వయం ప్రతిపత్తి సంస్థల నిర్వీర్యం

# ప్రజాస్వామ్యానికి హానికరం

### - సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి



అనకాపల్లి మార్చి 30, మేజర్ న్యూస్: స్వయం ప్రతిపత్తి సంస్థల నిర్వీర్యం వల్ల దేశ ప్రజాస్వామ్యానికి హానికరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి అవేదన వ్యక్తం చేశారు. కొండుగంటి గోవిందరావు జయంతి సందర్భంగా వై. విజయకుమార్ హాల్ జరిగిన స్వయం ప్రతి పత్తి సంస్థల నిర్వీర్యం - పాలకుల పాత్ర - వాటి ప్రభావం అనే అంశంపై జరిగిన సదస్సులో సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి సంస్థలను నిర్వర్యం చేసిందన్నారు. 10 సంవత్సరాల మోడీ పాలనలో ఒక్క అధికార పార్టీ నేతలపై కూడా ఈ డి, సీబీఐ దాడులు జరగలేదన్నారు. కేవలం విపక్షాల నాయకుల పైన, తమ దారికి రాని వ్యాపార వేత్త ల పైన దాడులు చేయించి బ్లాక్మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. కేజ్రీవాల్ జైలు లో పెట్టీన తీరు చూసి గాలి జనార్దనరెడ్డి ని బిజెపిలో చేరిపోయారంటే వారు ఎంతగా భయ ఆందోళన కలిగిస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. స్వయం ప్రతిపత్తి సంస్థలు %జుణ%, సీబీఐ, ఎన్నికల కమిషన్ ను తమ స్వార్థ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే స్వయం ప్రతిపత్తి సంస్థలను పరిరక్షణ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు రాజాన దొరబాబు, ఎం రాము నాయుడు, రెడ్డిపల్లి అప్పలరాజు, గురుబాబు, సుబ్బులక్ష్మి, నాగరాజు, తకాశి వెంకటేశ్వరరావు, కన్నబాబు, దేముడుబబు, ఫణీంద్ర, బాబ్జీ, పోతురాజు, నారాలసెట్టి సత్యనారాయణ, సత్తిబాబు తదితరాలు పాల్గొన్నారు.

# వార్డు స్థాయిలో కేడర్ ను బలోపేతం చేయాలి

అక్కయ్యపాలెం, మార్చి 30, మేజర్‌న్యూస్ :45,55వార్డుల ఎన్నికల కార్యాలయాలు ప్రారంభోత్సవంలో కె కె రాజుసార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వార్డు స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు సూచించారు. ఈ మేరకు జీవీఎంసీ 45,55వ వార్డు తాటి చెట్లపాలెం 80 అడుగుల రహదారి వద్ద 45వార్డు కార్పొరేటర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ గారు,55వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ గారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఎన్నికల కార్యాలయాన్ని కె.కె రాజు శనివారం ప్రారంభించారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 45, 55వ వార్డుల పార్టీ శ్రేణులుతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు గారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజల సత్తాను చూపించాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత సౌలంబనకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో బిజెపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఒక ఎజెండా లేకుండా వ్యవహరిస్తున్నారని 2014లో విజయం సాధించిన విష్ణు కుమార్ రాజు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 2019లో ఓటమి చవిచూసి కనుమరుగయ్యారన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల్లో కనిపించని విష్ణుకుమార్ రాజు కరోనా లాంటి కష్ట కాలంలో సైతం ప్రజలను పట్టించుకోలేని విష్ణుకుమార్ రాజు ప్రస్తుతం ఎన్నికల పురస్కరించుకొని ప్రజలపై దొంగ ప్రేమ వెలగబోస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి పార్టీల దత్తపుత్రుడి గా విష్ణుకుమార్ రాజు నిలుస్తారని ఎద్దేవా చేశారు. 1982 నాటి నుండి పరిష్కారం కాలేని సమస్యలను ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పరిష్కరించగలిగామని అందుకు సంబంధించి చర్చకు సిద్ధమని కె.కె రాజు స్పష్టం చేశారు. ఐక్యతతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు. 75 సంవత్సరాల వయస్సు , 40ఏళ్ల అనుభవం వుందంటున్న చంద్రబాబు టిడిపి 14 ఏళ్ల పాలనలో పారిశ్రామిక రంగాన్ని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు నాటి నాయకులు ఆలోచన చేయలేని నూతన విధానాలను ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్



రెడ్డి ప్రవేశ పెట్టడంతో పాటుగా చేసి చూపించారని అన్నారు. తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకొని ఎకనామిక్ సృష్టికర్తగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 937 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి 150 కిలోమీటర్ల కి ఒక పోర్టు, 50 కిలోమీటర్ల కి ఒక పిషింగ్ హార్బర్, 23 వేల ఐదు వందల ఎకరాలు సేకరించి ఇచ్చాపురం నుంచి చిత్తూరు నుంచి అనంతపురం వరకు ప్రభుత్వ భూములు సేకరించి కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబుకు అమరావతి పై ఉన్న ప్రేమ విశాఖపై లేదని ప్రజలు వాస్తవ పరిస్థితులను తెలుసుకునే స్థితిలో ఉన్నారని రానున్న ఎన్నికల్లో టిడిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుచొక్కాకుల వెంకటరావు , డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్,ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మండల అధ్యక్షులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు,జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు సారిపిల్లి గోవిందు, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్,ఉషశ్రీ,వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ,భర్కట్ఆలీ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డ్ అధ్యక్షుడు పైడి రమణ,గుజ్జు వెంకట్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళశివ గణేష్, రవిరెడ్డి,మరియు సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు, ఆత్మీయ సభ్యులు,అభిమానులు యువకులు, మహిళలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ' పవర్ ' కట్

## లక్షల్లో బకాయిలు... నిధులు ఉన్నా చెల్లించని వైనం

## ఆర్థిక సంఘం నిధులు ఉన్నా చెల్లించక పోవడంపై ఏపీ ఈపీడీసీఎల్ సీరియస్



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలోని పంచాయతీలకు ఏపీ ఈపీడీసీఎల్ సరఫరా చేస్తున్న పవర్ ను శనివారం నిలుపుదల చేసింది. జిల్లాలో అన్ని పంచాయతీలకు ఇటీవల ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో పంచాయతీల్లో నిధులు నిండుగా ఉన్నా బిల్లులు చెల్లించడం లేదని కరెంట్ సరఫరాను నిలిపివేయాలని సిబ్బందిని ఆదేశించింది. ఈ మేరకు అనకాపల్లి మండల పరిధిలోని అన్ని పంచాయతీలకు ఆయా సెక్షన్ కార్యాలయాల సిబ్బంది విద్యుత్ లైన్లు కట్ చేసి పవర్ నిలిపివేసినట్లు తెలిసింది. జిల్లాలోని ప్రతి పంచాయతి నుంచి విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నాయని, ప్రతి ఏటా మార్చి నెలలో చాలా వరకు బిల్లులు చెల్లించే వారని , ఒక్కొక్క పంచాయతీ నుంచి సుమారు పది లక్షల వరకు బకాయిలు ఉంటాయని సంభందిత అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం సత్యనారాయణ పురం, కొత్తూరు, పిసినికాడ, కూండ్రం, కుంచంగి, సంపతిపురం, వేటజంగాల పాలెం, అక్కిరెడ్డిపాలెం తదితర గ్రామ సచివాలయాలకు విద్యుత్ కనెక్షన్ తొలగింం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సచివాలయాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో పంచాయతీలలో డిజిటల్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆయా ప్రాంత ప్రజలు, సచివాలయ సిబ్బంది చాలా ఇబ్బందులకు గురయ్యారు. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో సచివాలయంలో కరెంటు తొలగింపు వల్ల స్థానిక ప్రజలందరూ దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ ఏపీ డీసీఈఎల్ అధికారుల పైన, ప్రభుత్వం తీరుపైన మండిపడ్డారు

# 14వార్డు వైసీపీ ఎన్నికల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన - శ్రీ కె.కె రాజు



విశాఖపట్నం, మార్చి 30 మేజర్‌న్యూస్ స్థానిక ప్రజల సమస్యలు తెలిసుకొని ప్రజల్లో మమేకం కావలని వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కె.కె రాజు గారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు సీతమ్మదార పోర్టు స్టేడియం ఈస్ట్ గేట్ దగ్గర 14వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు ఎన్నికల కార్యాలయాన్ని శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు కొబ్బరికాయ కొట్టి, రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పని చేయాలని సూచించారు అనంతరం 14 వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు కార్యకర్తలతో కలిసి వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీకేపీసీపీఆర్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, మ్యారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్,14వవార్డు సీనియర్ నాయకులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు,ఆత్మీయ సభ్యులు,యువకులు, మహిళలు,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో క్రైస్తవ సంఘాల రన్ ఫర్ జీసస్



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో గుడ్ ఫ్రైడే , ఈస్టర్ పర్వ దినాల సందర్భంగా శనివారం క్రైస్తవ సంఘాలు, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘాల నుంచి విశ్వాసులు, యవనస్తులు, పిల్లలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నుంచి నెహ్రూచౌక్, రింగ్ రోడ్, రైల్వే స్టేషన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్ల కార్డులు, జెండాలు చేత పట్టుకొని ఆధ్యాత్మిక గీతాలను ఆలపిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన టీవీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ రెవరెండ్ కే సన్నీ జేమ్స్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు తన ప్రాణాన్ని అర్పించి ముక్తిని ప్రసాదించారన్నారు. పొరుగువారికి ప్రేమను పంచడమే క్రైస్తవ సిద్ధాంతమని చెప్పారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ద్వారా దేవుని ప్రేమను వెల్లడిపరచడమే లక్ష్యమన్నారు. అలాగే యుపిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం క్రైస్తవ సమాజం ప్రార్థన పోరాటాలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ భావాలు కలిగి ఉండేందుకు సేవకులు కృషి చేస్తున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఉండేందుకు క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో నిత్య ప్రార్థనలు జరుగుతున్నాయని చెప్పారు. నశించిపోతున్న ఆత్మల రక్షణార్థమై భారము కలిగి క్రైస్తవ సమాజం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు బిషప్ క్రాంతి పాల్, దైవజనులు కెపిడిఆర్ ప్రసాద్, యేసు రత్నం, రాజబాబు, వినోద్ అబ్రహం, సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ప్రతినిధులు జోసెఫ్, అబ్రహం, కసింకోట ప్రతినిధులు పీటర్ వైస్ మాన్, మంత్రి జయ రజిని తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలను అరికట్టాల్సిందే -సీఐ విజయ్



నక్కపల్లి(మేజర్ న్యూస్)ఆడ పిల్లలకు వివాహ వయసు రాకుండా బాల్యవివాహాలు చేస్తే వాటిని కలిసికట్టుగా నివారించాలని, నక్కపల్లి సీఐ విజయ్ కుమార్ తెలిపారు. నక్కపల్లి మండలం ఒక గ్రామంలో ఒక బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం మేరకు, ఐసిడిఎస్ స్థానిక సూపర్వైజర్ కే. లలిత, సెక్రటరీ రాజు, ఎన్జీవో అమ్మాజీ శనివారం మధ్యాహ్నం సీఐని కలిశారు. బాల్య వివాహాన్ని ఆపేందుకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని నిర్ణయించారు.

# హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు చికిత్స పొందుతూ మృతి



అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: విశాఖ పోర్ట్ ట్రస్ట్ నుంచి బొగ్గు లోడుతో ఓ లారీ శుక్రవారం మధ్యాహ్నం గాజువాక నుంచి అనకాపల్లి వైపు వెళుతూ లంకెలపాలెం కూడలి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తిని లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్బీ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాసరాజు తీవ్ర గాయాలు కాగా, అతనిని నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ శనివారం మరణించారు. అతని భౌతికయాన్ని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో మార్చురీ వద్ద జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాస రాజు 1995 బ్యాచ్ కానిస్టేబుల్ గా భర్తీ అయ్యారు. ఆయనకి భార్య రజిని, ఇంజనీరింగ్ చదువుతున్న కూతురు అమీ, ఇంటర్మీడియట్ చదువుతున్న కొడుకు అభిరామ్ ఉన్నారు. మాకవరపాలెం మండలం నగరం గ్రామం వీరి సొంత ఊరు. ఆదివారం ఉదయం వారి స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించబడునని తెలిపారు

## ఒక్క రోజులోనే మూడున్నర కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు



గాజువాక, మార్చి30, మేజర్ న్యూస్ : గాజువాక జోనల్ పరిధిలో మూడున్నర కోట్ల అత్యధిక ఆస్తిపన్ను గాజువాక జీవీఎంసీ రెవెన్యూ అధికారులు రికార్డు స్థాయిలో వసూలు చేశారు. గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారా యణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రెడ్డి మోహన్, సుభాన్, శివ తదితర సిబ్బంది మార్చి 2024 సంబంధించిన ఆస్తి పన్నును ఒక్కరోజులోనే మూడున్నర కోట్ల రూపాయలను వసూలు చేసి రికార్డును సృష్టించారు. జీవీఎంసీ జోన్ 6 పరిధిలోనున్న వివిధ సంస్థలు , వగైరా, షాపింగ్ మాల్స్ తదితరులు నుంచి పెద్ద ఎత్తున ఆస్తి పన్నును వసూలు చేసి కట్టించుకున్నారు. గాజువాక జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు కు గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్ మూడున్నర కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఒక్కరోజులోనే మూడున్నర కోట్ల రూపాయలు ఆస్తి పన్నులు వసూలు చేసిన రెవెన్యూ అధికారులు రామనారాయణ, శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెడ్డి మోహన్, సుభాన్, శివ లను జోనల్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ కిరణ్, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, మార్చి 31, మేజర్ న్యూస్: చిన్నప్పనపాలెం గ్రామంలో దొండ గణేష్ అనే పాడి రైతు పశువుల పాకకి నిప్పు నిప్పు అంటుకోవడంతో పశువుల పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో మూడు పాడి ఆవులు, రెండు పెయ్యలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న చోడవరం వైసీపీ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలని పరామర్శించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం కింద 20,000 రూపాయలు తక్షణమే అందించారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపారు.

## వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

అనకాపల్లి, మర్చి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి జీవీఎంసీ 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో శనివారం దాసరిగడ్డ రోడ్ లో వైఎస్సార్సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ సంయుక్తంగా గడపగడపకు ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బుడీ ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకి సొంతింటి కళ నెరవేర్చారని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మే 13వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అనకాపల్లి నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, 81 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి ఆరాధ్య దైవం ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఎంపి ఎంవివి చర్చి స్థలం ఏడు రోజుల్లో అప్పగించాలి

### - లేదంటే న్యాయ పోరాటం

### - ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్



విశాఖపట్నం, మార్చి 30 మేజర్న్యూస్:సిరిపురం లో గల చర్చి స్థలం కోసం పోరాటం చేస్తామని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ పేర్కొన్నారు. ఆయన ఆశిలమెట్ట ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుడ్ ఫ్రైడే సీజన్ దృష్ట్యా బాప్టిస్ట్ మిషన్ ఆస్తుల పరిరక్షణ కు పోరాటం చేస్తామని ప్రకటించారు. వంద ఏళ్లుగా సిరిపురంలో 18 వేల గజాలు విస్తీర్ణంలో గల స్థలం ఖరీదు రూ.550 కోట్లు విలువ వుంటుంది. విశాఖ ఎం పి ఎం వి వి సత్యనారాయణ సిరి పురం చర్చి స్థలంలో అన్యాయంగా భవనాలు కడుతున్నారు. సి ఎం జగన్ మద్దతు తోనే ఆయన ఇలా చేస్తున్నారు. ఏడు రోజుల్లో స్థలం అప్పగించకుంటే న్యాయ పోరాటం తప్పదు అని హెచ్చరించారు. టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు రూ.60 వేల కోట్ల గంగ వరం పోర్టు నీ రూ.620 కోట్లకు అమ్మేశారు అని ఆరోపించారు. కోర్టులను ఎవరూ అమ్మలేరు సి ఎం జగన్, ఎం పి ఎం వి వీ మీద న్యాయ పోరాటం చేస్తాము అని హెచ్చరించారు. హిందూ గుళ్ళ, ముస్లిం ఆస్తులను దోచుకుంటున్నారు అని ఆరోపించారు. త్వరలో 33 అంశాలతో మేనిఫెస్టో విడుదల చేస్తాము అన్నారు. వరంగల్ లో బాబూ మోహన్ నీ గెలిపించాలని కోరారు. చిట్టి వలస జ్యూట్ మిల్లు కూడా వైసీపీ నేతలు ఆక్రమిస్తున్నరు అని మండి పడ్డారు. వరంగల్ ఎం పి అభ్యర్థి , సినీ నటుడు బాబూ మోహన్ మాట్లాడుతూ, నాయకులు ఎప్పుడు నిజాలే మాట్లాడాలి అని కోరారు. చెప్పింది చేసే పాల్ వంటి నేతల అవసరం ఎంతయినా ఉంది తాను బీజేపీ లో ఏడుగురు ఎం పి లను గెలిపించా ను అని గుర్తు చేశారు. మంచి చేసే పార్టీలనే గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు పార్లమెంట్ లో గళం విప్పడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతున్నా పట్టించుకోవడం లేదు.గాయత్రి పీఠం అధిపతిలలితా మాత మాట్లాడుతూ, బొత్స జాన్సి , ఎం వి వీ స్థానికులు కాదు అని ఎద్దేవా చేశారు. సిరిపురం వద్ద ఎం పి ఎం వి వీ చేపట్టిన నిర్మాణాలకు అనుకూలంగా రోడ్డు సూల పేరిట రోడ్డు మూసి వేయడం దారుణం అన్నారుహిందూ ధర్మం కాలరాస్తున్నారు అని ఆరోపించారు. విశాఖలో ఫ్యాక్షనిజం చేస్తే సింహాద్రి అప్పన్న శిక్షిస్తారు అని హెచ్చరించారు. మీడియా సమావేశంలోపార్టీ సమన్వయ కర్త బాబ్జి రావు, రవి కుమార్, తదితరులు కూడా పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది-కష్టపడి పనిచేయండి

### టిడిపి సీనియర్ నాయకులను సత్కరించిన ఉమ్మడి అభ్యర్థి అనిత

నక్కపల్లి(మేజర్ న్యూస్): ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని,ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పాయకరావుపేట ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు.శనివారం క్రిష్ గోకులం లే అవుట్ తన స్వగృహంలో పార్టీ నాయకులతో అనిత సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పనిచేసి తన గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటి చేయటంతో గ్రామాలలో ఉన్న జనసేన,బిజెపి నాయకులను కలుపుకోని ఐక్యతతో పనిచేయాలన్నారు.పార్టీ కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందన్నారు.పార్టీలో ఎవరు ప్రాధాన్యత వారికి ఉంటుందన్నారు.గ్రామస్థాయి లో నాయకులు ప్రతి ఓటరును కలవాలని అన్నారు.ఈ వైకాపా ప్రభుత్వ వ్యతిరేకతను,ఈ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను





ప్రజలకు వివరించి,మన ప్రభుత్వం వస్తే మన చేపట్టే సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన భాధ్యత గ్రామ స్థాయి లోప్రతి కార్యకర్త,నాయకులపై ఉందన్నారు.జనసేన,బిజెపి నాయకులను కలుపుకొని వెళ్ళాలన్నారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను, పార్టీ కి ఎన్నో సేవలు అందించిన నాయకులకు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగల పూడి అనిత టీడీపీ కార్యాలయం లో శాలువాలు కప్పి, పూలమాలతో సత్కారించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు పార్టీ కి చేసిన సేవలు మరువలేనివి, మరపురానివి అని అన్నారు, సీనియర్ ల సలహాలు,సూచనలు పార్టీ అభివృద్ధి కి ఎంతో దోహదం చేస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,శ్రీను,అబద్దం,చిట్టిబాబు,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు,ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు,ఎన్.వెంకటరాజు,గోసల చినతాతారావు,బొంది కాశీ విశ్వనాధం,గోసల శ్రీకాంత్,కొప్పిశెట్టి బుజ్జి,దేవర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సహిత విద్యా కార్యక్రమాలపై ఒకరోజు అవగాహన.

అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: అనకాపల్లి జి.వి.ఎం.సి టౌన్ గర్ల్స్ హైస్కూల్లో జిల్లా విద్యాశాఖాధికారిని ఎం. వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన జిల్లా సహిత విద్య సమన్వయ అధికారిణి బి.శకుంతల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు, భవిత సెంటర్లు ఉన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులకు, సీడీపీఓలు, అంగన్వాడీ సూపర్ వైజర్లుకు పాఠశాల స్థాయిలో సహిత విద్య కార్యకలాపాలపై జిల్లాస్థాయిలో ఒక రోజు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం. వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ఉపాధ్యాయుల సహకారంతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి చైల్డ్ ఇన్ఫో, యు.డైస్ ప్లస్ లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, యు.డైస్ ప్లస్ లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అప్డేట్ చేయడం వలన వారికి కల్పించబడిన అన్ని రకముల సేవలు సదుపాయాలు (అన్ని రకాల అలవెన్సు , ఉపకరణములు , స్కాలర్షిప్లు మొదలగు) అందజేయడం జరుగునునని అన్నారు. దివ్యాంగ పిల్లలకోసం ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అనేక కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలుచేస్తూ వారికి చేయూతనిస్తున్నదని ఇందులో భాగంగానే దివ్యాంగ పిల్లలు ఎలాంటి వివక్ష ఎదుర్కోకుండా ఇతర పిల్లలతో సమానంగా చదువుకునేలా చేసేందుకు పాఠశాల స్థాయిలో 'సహిత విద్య'ను సమర్ధవంతంగా అమలు చేస్తోంది అని



అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సమాజంలో ఒక భాగమన్నారు. వారు అభివృద్ధి చెందినప్పుడే ఏ సమాజమైనా పురోగమిస్తుంది అని అన్నారు. క్షేత్రస్థాయిలోని విద్యాశాఖ పరిపాలనాధికారులు, అంగన్వాడి సూపర్వైజర్లు, వైద్యశాఖ విభాగం, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా విద్యాశాఖ ఏ.పీ.వో వెంకటేశ్వరరావు, జిల్లా రిసోర్స్ పర్సన్లు బొడ్డు మహాలక్ష్మి నాయుడు, దేముడు బాబు, బి.వి.వరప్రసాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథ నాయుడు, దేవుడు నాయుడు, జిల్లాలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగనవాడి సూపర్వైజర్లు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ విభాగం అధికారులు పాల్గొన్నారు.

17వ సూర్య
విజయనగరం

# అంతర జిల్లా చెక్ పోస్టు, పోలింగు కేంద్రాల వద్ద భద్రత చర్యల పర్యవేక్షణ

## - అక్రమ రవాణాను అరికట్టేందుకు పక్కాగా చర్యలు తీసుకోవాలి
## - జిల్లా ఎస్పీ ఎం.దీపిక

**బొబ్బిలి, మార్చి 30, మేజర్‌న్యూస్:** మే 13న జిల్లాలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, పోలింగు కేంద్రాల వద్ద జిల్లా పోలీసుశాఖ చేపట్టిన భద్రత చర్యలను మార్చి 30న జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆకస్మికంగా శనివారం పర్యవేక్షించారు. బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని పాత బొబ్బిలి జంక్షను వద్ద ఏర్పాటు చేసిన అంతర జిల్లా చెక్ పోస్టును జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆకస్మికంగా సందర్శించి, పోలీసు సిబ్బంది చేపడుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. ఇరు జిల్లాల మధ్య వచ్చి, పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాహనాల వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ రాజకీయ పార్టీలు తరలించే మద్యం, నాటుసారా, గంజాయి, నగదు, ప్రోత్సాహక బహుమతులు, చీరలు, వాచీలు వంటి ఇతర వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించాలన్నారు. వాహన తనిఖీల్లో అక్రమ రవాణకు వినియోగించే వాహనాలను, వస్తువులను సీజ్ చేయాలని, ఆయా వస్తువులను తరలించేందుకు బాధ్యులను గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయాలని



అధికారులను ఆదేశించారు. అనంతరం, జిల్లా ఎస్పీగారు బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని మెట్టవలస, పారాది పోలింగు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, పోలింగు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగు తేదీన పోలింగు కేంద్రాలకు 100 మీటర్లు పరిధిలో ఓటు హక్కు వినియోగించుకొనే వారు మినహా ఇతరులెవ్వరూ కూడా ఆయా ప్రాంతంలో లేకుండా భద్రత ఏర్పాటు చేయాలన్నారు. పోలింగు కేంద్రాల వద్ద ఇప్పటి వరకు చేపట్టిన భద్రత చర్యలను బొబ్బిలి డిఎస్పీ పి. శ్రీనివాసరావు, బొబ్బిలి సిఐ ఎం.నాగేశ్వరరావులు జిల్లా ఎస్పీగార్కి వివరించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, బొబ్బిలి సిఐ ఎం.నాగేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, కేంద్ర పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్మకాలు

# చేపడతే చర్యలు తప్పవు



**బొబ్బిలి, మార్చి 30, మేజర్‌న్యూస్:** అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ మురళీధర్ రావు తెలిపారు. బొబ్బిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ వారు బొబ్బిలి మండలం, కారాద గ్రామంలో జరిపిన దాడులలో వక మహిళ ఈదుబిల్లి పార్వతి 60 చిన్న సీసాలు, 6 పెద్ద సీసాలు మద్యం సీసాలు కలిగియుండగా పట్టుబడిన ది. ఆమెను అరెస్ట్ చేసి కోర్టులో హాజరై పరిచి, రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ దాడులు లో ఇన్‌స్పెక్టర్ బి వి.మురళీధర్, సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్వీ.రామారావు, ఎల్.తిరుపతిరావు మరియు సిబ్బంధి హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వైసిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**రేగిడి, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండలం వండానపేట,కెఎం వలస, గుళ్ళపాడు తదితర గ్రామాల్లో వైసిపి అభ్యర్థి తలే రాజేష్ శనివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తందారులకు పేదలకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధం లో పేదల పక్షాన నిలబడే వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తు కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహన్ రావు, నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వంజరాపు అశోక్ కుమార్, కింజరాపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూడివలస గ్రామంలో వైఎస్సార్ సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు



**బొబ్బిలి, మార్చి 30, మేజర్‌న్యూస్:** బాడంగి మండలం పూడివలస గ్రామానికి సంబంధించి ఈయొక్క టిడిపి గ్రామ సర్పంచ్ రెడ్డి.తిరుప తినాయుడు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు ప్రస్తుత వైఎస్సార్ సీపీ ని ని వీడి తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు .బొబ్బిలి కోటలోకి వచ్చి బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మాజీ శాసనసభ్యులు శ్రీ తెంటు లక్ష్మునాయుడు బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బేబినాయన సమక్షంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పార్టీలో చేరిన వారిలోఇప్పిలి అబ్బయ్య శ్రీమతి సరబోను లచ్చమ్మ, బొత్స గంగరాజు (గృహ సారధి), గంట.కృష్ణ (గృహ సారధి), గంట.పవన్ కళ్యాణ్,(గృహ సారధి) వండ్రాపు.అప్పయ్య (గృహ సారధి),వండ్రాపు సన్యాసి, వండ్రాపు గణేష్ తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

## బూత్ స్థాయి సమావేశాల్లో ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, మార్చి 30, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనిచేయాలని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 13,15,16,18,19 వార్డుల వారీగా బూత్ స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాల మీద నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేసిన అభివృద్ధి గురించి నియోజకవర్గంలోని ప్రతి గడపకు తెలియపరచాలని, కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులను,కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ



సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ విశ్వేశ్వర రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాత బకాయిలు వెంటనే ఇప్పించండి

## బొబ్బిలి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సిఐటియు



**బొబ్బిలి, మార్చి 30, మేజర్‌న్యూస్:** కార్మికులు కు పాత బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ బొబ్బిలి కమిషనర్ ఎల్. రామలక్ష్మి కి సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు యూనియన్ నాయకులు జి. గౌరీ బి. యుగంధర్, వెంకటిలు శనివారం వినతిపత్రం అందజేశారు. అలాగే కార్మికులు పారిశుధ్య కార్మికులకు జనవరి, ఫిబ్రవరి మెడికల్ అలవెన్స్ 12000/- వెంటనే చెల్లించాలని, సమ్మె కాలంలో జరిగిన ఒప్పందం ప్రకా రం సంక్రాంతికి బోనస్ వెయ్యి రూపాయలు ఇవ్వాలని, బొబ్బిలిలో 5గురు చనిపోయిన కార్మికులకు 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని, కార్మికులకు యూనిఫారాలు సబ్బులు చెప్పులు ఇవ్వాలని కోరారు.

# గిరిజన కార్పొరేషన్ రద్దుచేసి గిరిజనుల పొట్ట కొట్టడం అభివృద్ధా

## టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు

**బాడంగి, మార్చి 30, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్న 36 గిరిజన తెగలకు చెందిన పేద కుటుంబాలకుగిరిజన కార్పొరేషన్ ద్వారా 37 రకాల పథకాలను అమలు చేసి సబ్సిడీపై రుణాలుమంజూరుచేయడం ద్వారా అతి వెనుకబడిన గిరిజనులను ఆదుకున్నారు అని వైకాపా ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన కార్పొరేషన్ను పూర్తిగా రద్దుచేసి నిరుపేద గిరిజనుల పొట్ట కొట్టిందని ఇదేనా వైకాపా ప్రభుత్వం గిరిజను లకు చేసిన అభివృద్ధి అని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు ఎద్దేవా చేశారు శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ బాడంగి జడ్పిటిసి పెద్దింటి రామారావు వైకాపా ప్రభుత్వం గిరిజను లకు అన్ని విధాల అభివృద్ధి చేసిందని గొప్పలు చెప్పుకుంటున్నారని వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజన గ్రామమైన ఎరుకులపాక గ్రామానికి వైకాపా ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసిందో తెలపాలని ఆయన ప్రశ్నించారు ఎమ్మెల్యే మాటలను నేను వక్రీకరించలేదని ఆడవాళ్ళ కట్టు బొట్టు జాకెట్ల గురించి సీనియర్ ఎమ్మెల్యే అయి ఉండి అలా మాట్లాడకూడదు అనడం వక్రీ కరించడమా అని ఆయన విమర్శించారు గిరిజనుల



జీవనశైలి గత ప్రభు త్వాలు మార్చాయి కానీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన కార్పొరేషన్నిింటినీ రద్దుచేసి గిరిజనులు పొట్ట కొట్టిందని ఆయన అన్నారు

### గజపతినగరంలో ముత్యామాంబ అమ్మవారి
## ముఖ ద్వారా మండపానికి శంకుస్థాపన



**చోడవరం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి ఆలయం వద్ద ముఖ ద్వారా మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అర్చకులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో భక్తి,శ్రద్ధలతో పూజా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద వేప మొక్క నాటారు. గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు దంపతులు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునా యుడు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కనిశెట్టి రామునాయుడు, క నిశెట్టి ఈశ్వరరావు, కనిశెట్టి సుబ్బారావు, శరగడం సుకుమార్, బొడ్డేడ సత్యనారాయణ, కనిశెట్టి నాగరాజు, ఆడారి జగ్గారావు, దొడ్డి అప్పలనాయుడు పీలా అప్పలనాయుడు, పీలా సుబ్బారావు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## అడ్డూరులో వైసీపీ జోష్, జోరుగా చేరికలు



**చోడవరం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని అడ్డూరు గ్రామంలో వైసీపీ జోష్ పెరిగి, జోరుగా చేరికలు జరుగుతున్నాయి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైసీపీ సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, స్థానిక వైసిపి నాయకులతో కలిసి శనివారం గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన నుండి ఎలమంచిలి పెద్ద రమణ, చిన్న రమణ, సన్నీ బాబు, బొడ్డేడ హరీష్, జోగా వెంకటరమణ, సానబోయిన మహాలక్ష్మి నాయుడు, నమ్మి రమణ, బోర అప్పలనాయుడు, శరగడం కాశి, సానబోయిన నాయుడు, మామిడి చినదాలి నాయుడు, శ్రీను నాయుడు, సుమారు 40 కుటుంబాల కు చెందిన వారు వైసిపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. వారికి కరణం ధర్మశ్రీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోరా రమేష్ ఎలమంచిలి శ్రీను, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు



**మందస, మార్చి 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మండలం సుమ్మాదేవి గ్రామం నుంచి 30 వైసిపి కుటుంబాలు మాజీ మంత్రి గౌతు శివాజీ అధ్వర్యంలో టిడిపి కండువా కప్పికున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ కి ఓట్లు వేసి గెల్పించాం. గెలిపించిన మాకే స్థానిక నాయకలు తో ఇబ్బందులు పెట్టారు. అంతే కాకుండా ఎటు వంటి అభివృద్ధి చేయకపోవడం తో మేమంతా ఈ సారి వైసిపి ఓటమి దిశగా అడుగులు వేసేందుకు టిడిపి లో చేరాం అని తెలిపారు. రెయ్యి హమేశ్వరరావు,సానా సోమేశ్వర రావు, గర్తం జోగారావు, పసుపురెడ్డి పాపారావు, పైల విజయ్ కుమార్, సానా మాధవరావు, రెయ్య జోగారావు, గర్తం చిన్నారావు, మల్లేన జానకీరావు, రెయ్య పురుషోత్తం, పోతనపల్లి శ్రీను, చెల్లూరు వినోద్, మొట్టూరు రాజు, గర్తం ముఖిందరావు, బత్తిని చిరంజీవి, పోతనపల్లి లక్ష్మణరావు తదితరులు టిడిపి తిర్ధం పుచ్చుకున్నారు. ఈ చేరుకులను మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణరావు, దువ్వాడ సంతోష్ కుమార్, కీలు నారాయణ,రెయ్య భాస్కర్, రెయ్య తిరుపతి రావు, గేదేల డిల్లేశ్వరరావు, శివంగి రాజారావు తదితరులు ముందుండి నడిపించారు.

## అభివృద్ధి చేస్తాం సహకరించండి!

### మాజీ మంత్రి గౌతు శివాజీ

**మందస, మార్చి 30, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో జరుగుతున్న దుర్మార్గమైన పరిణామాలపై స్థానిక ప్రముఖ డాక్టరు దువ్వాడ జీవితేశ్వరరావును మాజీ మంత్రి గౌతు శివాజీ రెండు గంటలపాటు చర్చించారు. నియోజకవర్గంలో రాజకీయాలు వ్యక్తిగతంగా తీసుకొని కక్ష సాధింపు చర్యలుపై విస్తృతంగా శివాజీ చర్చించారు. రాబోయే ఎన్నికల్లో సహకరించాలని శివాజీ డాక్టరును కోరారు. డాక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రానున్న రోజుల్లో దుర్మార్గ పాలనపై కలిసికట్టుగా పోరాటం చేద్దామని తెలియజేశారు.

# కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం చేసి చూపిస్తాం హామీ

**మందస, మార్చి 30, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస ఇన్చార్జ్ గౌతు కు బ్రాహ్మణతర్ల గ్రామపంచాయతీ నుండి పొందరా వీధిలో నివసిస్తున్నటువంటి పోందరా కులస్తులకు కమ్యూనిటీ హాల్ కావాలని గత 2019 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పటి పలాస ఎమ్మెల్యే మాజీ మంత్రి గౌతు శ్యామ్ సుందర్ శివాజీ ఆధ్వర్యంలో గౌతు శిరీష ఆ కులస్తులకు హామీ ఇస్తూ శ్రీకాకుళం పార్లమెంటరీ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు నిధులతో కమ్యూనిటీ హాల్ గురించి శంకుస్థాపన చేయడం జరిగింది. అక్కడికి మరికొద్ది రోజుల్లో 2019 సంవత్సరం ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ యొక్క కమిటీ యధావిధిగా కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం జరగలేదు.. కావున ఈరోజు ఉదయం పార్టీ కార్యాలయంలో పలాస ఇంచార్జ్ గౌతు శిరీష ని పొందర కులస్తులు కలిసి వారి యొక్క ఆవేదనే ఆమెకు వ్యక్తపరచడం జరిగింది. దయచేసి మా యొక్క కులస్తులకు సంబంధించినటువంటి గతంలో ఏదైతే మీ ద్వారా ఎంపీ హామీ ఇచ్చినారు ఆ నిధుల ద్వారా మా కులానికి ఒక కమ్యూనిటీ హాల్ భవనం తప్పనిసరిగా నిర్మించాలని అడగడంతో మరికొద్ది రోజుల్లో ఎలక్షన్ నోటిఫికేషన్ ఉంటుంది గతంలో ఈ కమిటీ హాల్ గురించి బిల్లు పెట్టడం జరిగినది అప్పటి కాంట్రాక్టర్ సరిగ్గా స్పందించక ఆ కమ్యూనిటీ హాల్ బిల్డింగు బిల్లు రద్దు జరిగిందని ఆమె వివరణ ఇస్తూ మన అందరి ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే అనగా 6 నెలల్లో నేను మీకు మేము ఇచ్చిన హామీ ప్రకారం బ్రాహ్మణ తర్లా గ్రామంలో ఫస్టు మీయొక్క కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం చేసి చూపిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోందర. భగవాన్, పొందర.కృష్ణ, పొందర. పుణ్యడు, పొందర. భాస్కర రావు, పో0ద ర. కొండలరావు,తాతారావు, మున్నా కామేష్, దామోదర, దుయాడు, పొందర.సుభాస్, నారాయణ, గంగా, తారకేశ్వరరావు, రమేష్, సింహా చ లం, మోహన్, మంగళ.రామారావు, ఇంకా యూత్ కుర్రవాళ్ళు, బ్రాహ్మణ తర్లా తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్ష, ఆళ్ల. వెంకట రావు ప్రధాన కార్యదర్శి వడ్డి.యాదగిరి, గరికి.కృష్ణారావు, ఆళ్ల.సోమేశ్ పాల్గొన్నారు.

## శివ్వాంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

### - తనిఖీలు నిర్వహించిన వైద్యా ధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ
### - ఆరోగ్య సురక్ష శిభిరంను పరిశీలించిన ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఘు, డాక్టర్ పల్ల శ్రీధర్‌లు



**గరుగుబిల్లి, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగముగా వైద్య శిబిరంను గరుగుబిల్లి వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈవైద్య శిబిర ములో వైద్యాధి కారులు గ్రామం నుంచి హాజరైన పలువురి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్న అనంతరం అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందు లను అందజేశారు. అదే విధంగా గర్భి ణీలకు హిమోగ్లోబిన్, బి.పి, షుగర్, టెస్టులు చేసి రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్ ఇస్తూ ఆహారంలో తగు జాగ్రతలు తీసుకో వాలని, హిమోగ్లోబిన్ పెరిగి నంత వరకూ పర్యవేక్షణ చెయ్యాలని వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ సూచిం చారు. దీర్ఘకాలిక రోగాలు, బాలింతలు, చిన్న పిల్లలకు అవస రమైన వైద్యపరీక్షలు, నిర్వహించ డంతోపాటు మందులను అంద జేశారు. అలా గే ఆర్ బి ఎస్ కె అధికారి డాక్టర్ రఘు, డాక్టర్ పల్ల శ్రీధర్ లు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ ఎస్ కోటేశ్వరరావు, సూపర్వైజర్ బిడ్డిక చిన్నమ్మి, రవణమ్మ, చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గా ప్రసాద్, శివ, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థకు సెస్ బకాయిలు అందజేత

### మిగిలిన పంచాయితీల నుంచి చెల్లించాలని కార్యదర్శులకు ఎంపీడీవో సూర్యనారాయణ ఆదేశం

**గరుగుబిల్లి, మార్చి 30, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన 8% గ్రంథాలయ పన్నును పలు గ్రామ పంచా యతీలకు చెందిన కార్యదర్శులు శనివారం గ్రంథాలయ సంస్థ నిర్వాహకులు నల్ల మధుసూ దనరావుకు చలానాలను అంద జేశారు. ఈమేరకు మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు ఆధ్వ ర్యంలో గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ బకాయిలకు సంబంధించిన చలానాలను అంద జేశా రు. ఉమ్మడి జిల్లాల జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు గరుగుబిల్లి శాఖా గ్రంథాలయ సంస్థ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన గ్రంథాలయ పన్ను విషయమై ఎంపీడీవో పైల సూర్యనారాయణకు గడిచిన కొద్దిరోజుల క్రితం తెలియజేశారు. ఈమేరకు ఉల్లిభద్ర, తోటపల్లి, పెదగుడబ, రావివలస, సంతో షపురం, గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన చలానాలను అంద జేశారు. అదేవిధంగా మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన పన్నును తక్షణమే చెల్లించాలని ఎంపీడీవో సూర్యనారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రంథాలయ సంస్థ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు, గ్రామ పంచాయతీ కార్య దర్శులు ఉప్పల పెదకోటేశ్వరరావు, తిరుపతి భాస్కరరావు, బలగ వెంకట సాయికృష్ణ, సూరు శ్రీనివాసరావు, రంభ శశిభూషణ రావు, బంటు అప్పారావు, అల్లు రమేష్, రేవళ్ల చరణ్ పండిట్, అడ్డూరి లలితకుమారి, బిడ్డిక సుభద్ర, దువ్వ సంధ్య, దత్తి సురేష్ కుమార్, డి దిలీప్ కుమార్, తది తరులు పాల్గొన్నారు.



# ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - రావివలస వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ వెల్లడి
## - డిహైడ్రేషన్ తలెత్తకుండా జాగ్రత్తలు తప్పనిసరి



**గరుగుబిల్లి, మార్చి 30, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఎండల తీవ్రత పెరగడంతో వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని మండల పరిధిలోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ వెల్లడించారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికమైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా ఆరు బయట పని చేసేవారు ఏదైనా పనినిమిత్తం బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచూ నీళ్లు తాగడంతో పాటు డిహైడ్రేషన్ తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బయటకు వెళ్లేవా రు తెలుపు, లేతరంగుల పలుచటి కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. అదేవిధంగా తలపై టోపీ పెట్టు కోవాలని లేదా రుమాలు చుట్టు కోవాల్సి ఉందన్నారు. నీళ్లు, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్, వంటివి తాగాలని తెలిపారు. ఎండలో పనిచేసేవారు ఇబ్బందిగా అనిపిస్తే తక్షణమే చల్లని ప్రదేశంలో సేద తీరాల న్నారు. అధిక వేడివల్ల ఆహారం త్వరగా పాడవుతుందని అటు వంటివి తింటే డయేరియాకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, మధ్యాహ్నం పూట బయటకు వెళ్లొద్దని వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ సూచించారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**బాడంగి, మార్చి 30, మేజర్‌న్యూస్:** రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుందని వడదెబ్బకు గురికాకుండా ముందస్తుగానే ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవసరమైతేనే బయటకు వెళ్లాలని లేనియెడల ఇంట్లోనే ఉండాలని అవసరమై ఎండలో ప్రయాణం చేసినప్పుడు నెత్తికి టోపీ లేదా గొడుగు తప్పనిసరిగా వినియోగించాలని తరచూ మంచినీళ్లు త్రాగాలని కళ్ళు తిరగడం ఒంట్లో నలతగా ఉండేటప్పుడు ఓ ఆర్ ఎస్ లాంటి ద్రావణం తప్పనిసరిగా తీసుకోవాలని మరింత నీరసంగా ఉంటే తప్పనిసరిగా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స పొందాలని ప్రజలు వడదెబ్బ తగలకుండా ఉండడానికి ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

# కొప్పులవెలమలను విస్మరించిన పార్టీలకు తగిన గుణపాఠం చెబుతాం

**విజయనగరం బ్యూరో, మార్చి 30, మేజర్‌న్యూస్:** కొప్పులవెలమలకి రానున్న ఎన్నికల్లో నిర్లక్ష్యానికి గురి చేసిన రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని కొప్పులవెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిలపర్తి పరదేశి నాయుడు,జిల్లా అధ్యక్షులు బొత్స వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి తెంటు కాసినాయుడులు మాట్లాడుతూ జిల్లాల్లో అత్యధిక జనాభా కలిగిన కొప్పుల వెలమ లు నిరధనరణకు గురి అవుతున్నామన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో సీట్లు కేటాయింపుల్లో అన్ని రాజకీయ పార్టీలు విస్మరించారన్నారు. అధికార పార్టీ ఒక్క టికెట్ ఇచ్చింది, ,ప్రతిపక్ష కూటమి ఒక్క టికెట్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. మమ్మల్ని నిరదనరణకు.గురి చేస్తున్న రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం.చెబుతామని హెచ్చరించారు. మాకు పిలిచి టికెట్ ఇచ్చే పరిస్తితి నుంచి నేడు మేము మాకు టికెట్ ఇవ్వాలని అడిగే స్థితిలో కి రాజకీయ పార్టీలు వ్యవహరించడం సరికాదన్నారు. మాకు గుర్తింపు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. ఏ పార్టీ గుర్తించలేదో ఆ



పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో కొప్పుల వెలమసంక్షేమ సంఘం నాయకులు మెళాపు.శ్రీహరి నాయుడు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

## ఎంపీ అభ్యర్థి బెల్లానతో కలిసి ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బడ్డుకొండ



**పూసపాటిరేగ, మార్చి 30, మేజర్‌న్యూస్:** మరోసారి జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు రాష్ట్రానికి చెందిన ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా విజయనగరం పార్లమెంటు అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ తో కలిసి నెల్లిమర్ల వైకాపా అభ్యర్థి, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పూసపాటిరేగ మండలంలోని చౌడువాడ, కృష్ణాపురం, రోలు చొప్పుడి, కొణతాల పాలెం, కోనాయపాలెం గ్రామాల్లో ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు, బెల్లాన బొడ్డుకొండ గ్రామాల్లో ఉన్న ఓటర్ల వద్దకు వెళ్లి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఆశీర్వదించాలంటూ కోరారు. ప్రచారానికి వచ్చిన అభ్యర్థులకు మహిళలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతుల పట్టి, అభ్యర్థులకు విజయ తిలకాన్ని దిద్దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్నది మరోసారి వైకాపా ప్రభుత్వమేనని, అత్యధిక స్థానాల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కాబోయే తరుణంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గతంలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఈ సందర్భంగా ఓటర్లకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కళ్యాణి, జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీలు చంటి రాజు, రమేష్, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, దాడిశెట్టి త్రినాధరావు,, మొంగం నాగబాబు పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత, పట్టణ ప్రాంత ప్రజలు ఓటు వేసేందుకు ముందుకురావాలి

## జిజి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్

**విజయనగరం బ్యూరో, మార్చి 30, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతాల్లో ఓటుహక్కు వినియోగించుకుంటున్న వారి శాతం తక్కువగా వుంటోందని, దీనితోపాటు యువత కూడా ఓటువేసేందుకు ఆసక్తి చూపడం లేదని యీ వర్గాల వారు వచ్చే సాధారణ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ముందుకు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని యువ ఓటర్లు, పట్టణ ప్రజలకు ఓటుహక్కు వినియోగించుకోవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించే నిమిత్తం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన రెండు కిలోమీటర్ల పరుగులో జె.సి. పాల్గొన్నారు. స్థానిక కోట జంక్షన్ నుంచి ప్రారంభమై రాజీవ్ స్టేడియం వరకు జరిగిన పరుగులో ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, మునిసిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వరరావు, నెహ్రూయువ కేంద్రం అధికారి ఉజ్వల్, నగర యువత, ఎన్.సి.సి. క్యాడెట్లు క్రీడాకారులు ఈ పరుగులో పాల్గొన్నారు. యీ సందర్భంగా జాయింట్ కలెక్టర్



మాట్లాడుతూ మనదేశంలో యువత అధికంగా వున్నారని, ముఖ్యంగా కొత్తగా ఓటరుగా నమోదైన యువత ఓటు విలువ తెలుసుకొని దానిని వినియోగించుకోవడం ద్వారా దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు ఒక పెద్ద పండుగ వంటివని, ఇందులో ప్రతిఒక్కరూ పాల్గొనాల్సి వుందన్నారు. అందరి భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం పరిపుష్టమవుతుందన్నారు.

# కుటుంబ సభ్యుల కన్నా నాన్నకు ప్రజలు అంటేనే అభిమానం

## ధర్మశ్రీ కుమార్తె స్వాతి



**రావికమతం, మార్చి 30, మేజర్ న్యూస్:** కు టుంబ సభ్యుల కన్నా చోడవరం నియోజకవర్గ ప్రజలు అందరూ నాన్నకు అభిమానమని చోడవరం ఎమ్మెల్యే ధర్మ శ్రీ కుమార్తె స్వాతి అన్నారు. మండలంలో కే బి పి అగ్రహారంలో శనివారం ఆమె తండ్రికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి రేయిం భవళ్లు నియోజవర్గ ప్రజలు రక్షణ,సంక్షేమం కోసం పరితపిస్తున్నారు. ఆ తర్వాతే కుటుంబ సభ్యుల బాగోగులు చూస్తారని వివరించారు. రెండుసార్లు చోడవరం పోటీ చేసి ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలను అంటి పెట్టుకొని ఉన్నారని గుర్తు చేశారు. అభివృద్ధిలో కూడా నియోజక వర్గం అన్ని రంగాలలో ముందుండేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల శ్రేయసుకు, అమ్మ ఒడి, చేయూత, ఈ బీసీ నేస్తం, తదితర పథకాలు అమలు చేస్తున్నారని ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి అధికారం ఒక రావాలని ఆమె గ్రామస్థులకు వివరించారు.

# వైసీపీని పాతాళానికి తొక్కడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## - ప్రజా తీర్పుతో చంద్రబాబు పాలనవస్తుంది
## - మాజీ మంత్రి కోండ్రు

**రేగిడి, మార్చి 30, మేజర్‌న్యూస్:** వైసిపి ని పాతాళానికి తొక్కడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి తెలుగుదేశం రాజాం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ అన్నారు.శనివారం ఆడవరం,లక్ష్మీపురం, అక్కన్న అగ్రహారం,అప్పాపురం, మజ్జి రాముడు పేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. .మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచారంలో గ్రామప్రజలు,మహిళలు కోండ్రుకు ఘనస్వాగతం పలికి పూలవర్షం కురిపించారు.అడుగడుగునా ప్రజల ఆశీర్వాదం తీసుకొని ఎన్నికల ప్రచారం కొనసాగించారు.చంద్రబాబు రూపకల్పన చేసిన మినీమానిఫెస్టో లో ఉన్న సూపర్ సిక్స్ పథకాలు బీసీ డిక్లరేషన్ పై ప్రజలకు వివరించారు.వైసీపీ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీరు,రోడ్లు,లైట్లు, డ్రైన్స్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా,చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా గ్రామ పంచాయి తీలకి ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా, స్థానిక ఆదాయ వనరుల ద్వారా వచ్చే పంచాయితీ సొంత నిధులను, కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం పంపిన పద్నాలుగు.పదిహేనవ ఆర్థిక సంఘం. నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత పథకాలకు,అవసరాలకు దారి మళ్ళించిండం సిగ్గుచేటన్నారు.ఈ నియంత ప్రభుత్వం కు ఈ ఎన్నికలు తగిన గుణపాటం చెప్పి, తెలుగుదేశం పార్టీ ని అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, గేదెల బాలమురళి, మజ్జి శ్రీనివాసరావు,శాసపు గోవింద నాయుడు, కర్నేన మహేష్, గిరడ సింహాచలం,కెంబూరు అప్పలనాయుడు, పొదిలాపు సత్యనాయుడు, సంజీవి, కొమ్మి వెంకటరావు, మజ్జి జయ శంకర్, సూర్యనారాయణ, గురవాన రమేష్,పైల వినయ్, చల్లా భుజంగరావు, గురవాన ధనుంజయరావు, తునివాడ ధనుంజయ, వి.నాగభూషణ్ రావు, జనసేన నాయకులు ఉర్లాపు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో భారీ చేరికలు



**విశాఖపట్నం, మార్చి 30, మేజర్ న్యూస్ :** నగర పరిధి శివాజీపాలెంలో వున్న జనసేనపార్టీ నగర కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డుకు చెందిన మాజీ కార్పొరేటర్ పిల్లి వరలక్ష్మి, రమణ దంపతులు శనివారం ఉదయం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పిల్లి రమణ ఆద్వర్యంలో 35వ వార్డు, వెలంపేట, లక్ష్మి నగర్, పండా వీధి, కల్లుపాకలు ప్రాంతాల్లో వివిధ సంఘాల నాయకులు, వైఎస్సార్సీపీ మేదర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రొట్టా మోహన్ తదితరులు చేరారు. మాజీ జడ్పీటీసీ ఆకుల వరలమ్మ, శెట్టిబలిజ కల్లుపాకాల సంఘం అధ్యాక్షులు యర్రా అప్పారావు, యువజన నాయకులు సుంకర నగేష్ , అద్దిపిల్లి సత్తిబాబు, ఈళ్ల సత్యప్రసాద్ , బొందలపు శ్రీనివాస్, ఉగ్గిన శ్రీను, చిట్టిబోయిన రాము, దొడ్డి నాగరాజు, 35వ వార్డు ఏరియాలో సుమారు 500 మంది జనసేన పార్టీలో చేరిన వారిలో వున్నారు. వారికి వంశీ కృష్ణ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీ లో ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో 35 వ వార్డు జనసేనపార్టీ అధ్యక్షులు లెంక త్రినాధ్,కడవల రఘు, దక్షిణ సమన్వయకర్త శివప్రసాద్ రెడ్డి , బొగ్గు శ్యామ్ , మాన్యాల శ్రీను, బుద్దాల అనురాధ పాల్గొన్నారు.

## వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా...గాజువాక వైసీపీ ప్రధాన కార్యాలయం ప్రారంభం

### అమర్నాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
### జనసేన నుంచి వైసీపీలోకి 500 మంది చేరిక

**విశాఖపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ :** స్థానిక చెట్టివానిపాలెంలో ఏర్పాటు చేసిన గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్సీపి ఎన్నికల ప్రధాన కార్యాలయాన్ని వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బలిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు వై వి సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బలిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎటువంటి షరతులు లేకుండా పార్టీలో చేరానని, అగనంపూడి ప్రాంతం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమర చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి చాలామంది వైసీపీలో చేరుతున్నారని, వీరి సంఖ్య మరింతగా పెరగనుందని చెప్పారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేసినంత అభివృద్ధి మరి ఇతర ముఖ్యమంత్రి చేయలేదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డిని రెండవసారి కూడా ముఖ్యమంత్రి చేయాలన్న దీక్షతో రాష్ట్రంలో ప్రజలు ఉన్నారని చెప్పారు. 2019 ఎన్నికల్లో తిప్పల నాగిరెడ్డిని ఏ విధంగా గెలిపించారో అంతకు రెట్టింపు మెజార్టీతో అమర్నాథ్ను కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అమర్నాథ్ విజయం సాధిస్తే గాజువాకలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు, అలాగే దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రి గుడివాడ అమర్నాథ్ దంపతులు శాస్త్రోక్త%శీ%గా పూజలు నిర్వహించి గృహ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి గుడివాడ కుటుంబ సభ్యులు, మింది గ్రామస్తులు,



గాజువాక నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, గుడివాడ అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, గాజువాక మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, వంశి రెడ్డి, కార్పొరేటర్, గాజువాక నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఉరుకూటి రామచంద్రరావు,ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, దామా సుబ్బారావు,రొంగలి జగన్నాధం, రెడ్డి జగన్నాధం, పల్ల చినతల్లి, భోగాది సన్నీ, ఇమ్రాన్, రజనా రామారావు, మహాలక్ష్మి నాయుడు,బోని శివరామ కృష్ణ, ఈగలపాటి యువశ్రీ,కొయ్య భారతి రెడ్డి,కొయ్య నిర్మల రెడ్డి,ఉమ,సంతోషి,మెడికల్ బాబు,చిట్టిబాబు,సురేష్, బ్రహ్మయ్య,పూర్ణానంద శర్మ, ఎల్లపు ప్రసాద్,బొద్దపు గోవింద్,రమణ,కోమటి శ్రీనివాస రావు, సీరాట్ల వాసు, రెడ్డిపల్లి చిట్టిబాబు,మార్పు శేషు, సత్యనరయణ,బొడ్డు నరసింహ పాత్రుడు,పద్మ,పెంట రావు,ప్రమీల,పిట్ట రెడ్డి,మస్తనప్పా,జుత్తు లక్ష్మీ,ప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు

## ఇద్దరు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు, సన్మానం
### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



**అనకాపల్లి, మార్చి 30, మేజర్ న్యూస్:** ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న ఆర్మ్ద్ రిజర్వ్ విభాగంలో ఏ.ఆర్.ఎస్సై టి.అప్పారావు, చీడికాడ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ జి.ధనరాజు సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించి ఏ.ఆర్.ఎస్సైగా, హెచ్.సీ గా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆర్థిక క్రమశిక్షణతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఎస్.బి డీఎస్పీ బి. , ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, సతీష్, ఇతర అధికారులు సిబ్బంది, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీస్తు పునరుద్ధానం ర్యాలీ



**ఆనందపురం మార్చి 30 మేజర్న్యూస్:** ఆనందపురంమండలం వేములవలస కూడలిలో ఆనందపురం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ ను పురస్కరించుకుని, మండలంలోని ఉన్న క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు, అందరు కలిసి పెద్ద ఎత్తున క్రీస్తు లేచి ఉన్నాడని సందేశముతో, నినాదాలతో, ప్లే కార్డులు, జెండాలు ప్రదర్శిస్తూ, శాంతి ర్యాలీ జరిపారు. దేశ, రాష్ట్ర, ప్రజల శాంతి సమాధానాలతో ఐక్యత కలిగి కలిగి ఉండాలని, ఆయురారోగ్యముతో వర్ధిల్లాలని, ప్రార్ధనలు జరిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా జరుగుతున్న రన్ ఫర్ జీజస్ అని కార్యక్రమానికి ప్రముఖ ఆరాధన టీవీ పిలుపుమేరకు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రైస్తవ నాయకులురెవరెండ్ . గరికిముక్కల పాల్ విక్టర్ ర్యాలీలో సందేశం ఇస్తూ,, క్రీస్తు మానవుల పాప, పరిహారం గా సిలువ యాగం అయ్యారని,ఆయన మూడవ దిననా ఆయన చెప్పినట్లే, తిరిగి లేచారని, ఆ దినాన్ని ఈస్టర్ పండుగ ప్రపంచ క్రైస్తవ జనాంగం శాంతి సమాధానాలతో జరుపుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు.సుమారు 300 మంది మండలన క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నరు. ఈ కార్యక్రమానికి, కన్వీనర్ గా ఎస్వీ పిడి ప్రభాకర్, మండల అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సెక్రటరీ ఆనందరావు, హానుకు, శాంతిరాజు బొత్స దేవిడ్ గౌరవాధ్యక్షులు ముదపాక అబ్రహం అడ్వైజర్లు మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు జంగం జోషి, కాదా పద్మ కుమార్, ప్రశాంత్ కుమార్ మరియు జాన్ మోజస్, పాల్, పీటర్ ,డేవిడ్ రాజు, ప్రసాదరాజు, దున్న అబ్రహం, శ్యాంబాబు. మహిళలు మినీ గ్లోరీ,గ్లోరీ పుష్ప, శారా, తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ ఎన్నికల ప్రచారంలో మీడియాపై విరుచుకు పడ్డ జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు



**పద్మనాభం, మార్చి30, మేజర్ న్యూస్:** మండలంలో చిన్నాపురం జంక్షనులో ఎంపీపీ రాంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో శనివారం భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు మీడియాపై తీవ్ర పద జాలంతో చిందులు తొక్కారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ గతంలో మంచి మెజారిటీతో గెలిపించి ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు కనిపించని గత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు డబ్బా పేపర్లు, తొక్క న్యూస్ చానళ్లు ప్రచారం చేస్తున్నాయని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేసారు. అయితే పద్మనాభం మండలంలో గతంలో జరిగిన ల్యాండ్ పూలింగ్ లో భూములు కోల్పోయిన పేదల తరుపున స్థానిక మీడియా పలు కదనాలు ప్రచురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటి నుండి గిరిబాబు అవకాశం దొరికినప్పుడు మీడియాపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీ రెండవ వర్గీయులు చర్చించు కుంటున్నారు. అయితే ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చెప్పడం మానేసి మీడియాపై విరుచుకు పడడం అక్కడ ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు ఖండించుకుపోవడం పలు విమర్శలకు తావుస్తుంది. అయితే మిగిలిన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఓటు వెయ్యండి అని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టీడీపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే తనను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని ఆయన కోరారు. అయితే మీడియాపై చిందులు తొక్కడం ఎన్నికల నిబందనలోకి వస్తుందా రాదా అని వేచి చూడాలిమరి

## 74వ వార్డులో 1న అమర్నాథ్ పాదయాత్ర విజయవంతం చేయాలి

**గాజువాక,మార్చి 30, మేజర్న్యూస్:** ఏప్రిల్ 1న 74వ వార్డులో గాజువాక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ పాదయాత్రను విజయవంతం చేయాలని 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పలు వంశీ రెడ్డి అన్నారు. 74 వ వార్డులో టీ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు వై ఎస్ ఆర్ సీ పీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 74 వ వార్డు కార్పొరేటర్ విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో 2019 లో తిప్పల నాగిరెడ్డినీ గెలిపించుకున్నాం అదే మాదిరిగా 2024లో గుడివాడ అమర్నాథ్ గాజువాక అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని అమర్నాథ్ నీ గెలిపించుకోవడానికి 74 వ వార్డు ప్రజలందరూ కష్టపడాలన్నారు. ఈనెల 31న ఆదివారం సాయంత్రం 4 గంటలకు 74 వ వార్డు ముఖ్యమైన కార్యకర్తలు వైఎస్ఆర్సిపి



అభిమానులు గ్రామ పెద్దలు తో గాజువాక వైఎస్ఆర్సిపి అభ్యర్థి గుడివాడ అమర్నాద్ ముఖ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఆ సమావేశానికి వార్డులో ముఖ్య నాయకులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 1 సోమవారం నాడు 74వ వార్డులో జరగనున్న పాదయాత్రకి వార్డు వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ ,గ్రామ పెద్దలు ,ఆలయ కమిటి సభ్యులు, మహిళలు ,యువకులు, అది సంఖ్యలో పాల్గొవాలని వంశి రెడ్డి కోరారు.

# శ్రీముఖలింగంలో మాజీ సర్పంచ్‌తో పాటు 100 కుటుంబాలులో చేరిక

## డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం

**జలుమూరు, మార్చి 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకుంటున్నాయి. రోజు రోజుకు టిడిపి ని వీడే వారి సంఖ్య పెరుగుతుంది.సంక్షేమ పాలనకే ప్రజలు జై కోడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో మాజీ సర్పంచ్ తోపాటు 100 తెలుగు దేశం పార్టీ మద్దతు కుటుంబాలు శనివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, మాజీ సర్పంచ్ బసవ యోగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ తోపాటు 100 కుటుంబ ల వారికి వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదర పూర్వంగా ఆహ్వానించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పాలనకు ఆకర్షితులమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వీరు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణదాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు పలకాలని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీముఖలింగంలో టిడిపి నుండి వైసీపీలో చేరిన వారిలో



మాజీ సర్పంచ్ బసవ యోగేశ్వరరావు, మెట్ట సత్యవతి, స్కూల్ కమిటీ చైర్మన్ గుంట సింహాచలం, సతివాడ విజయలక్ష్మి, తోపాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎ సిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు మొజ్జాడ శ్యామలరావు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బసవ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం నుంచి పారిశ్రామికవేత్త ఎంవిఆర్ పోటీ



**రావికమతం, మార్చి 30, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అనగా అభివృద్ధి చెందిన ప్రముఖ పరిశ్రమ కవిత ముత్యాల వెంకటేశ్వరరావు పోటీ చేయనున్నారని సోషల్ మీడియాలో ట్రోల్ అవుతుంది. అనకాపల్లి పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నం చేసిన ఎంవిఆర్ ప్రయత్నం భరించకపోవడంతో చోడవరం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. గడచిన రెండు సంవత్సరాలుగా అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఎంవిఆర్ ట్రస్ట్ తరపున పలు దేవాలయాల అభివృద్ధికి, నూతన దేవాలయాల నిర్మాణానికి, దేవాలయాల వార్షిక మహోత్సవాలకు, నిరుపేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు. 20204లో రాజకీయ అరంగేట్రం చేసేందుకే ఈ పథకాలన్నీ అమలు చేస్తున్నామని తనను ఎంపీగా పార్లమెంటుకు పంపాలని కూడా పలు బహిరంగ సభలో ప్రజలను కోరారు. అనకాపల్లి ఎంపీ స్థానాలకు ఏ పార్టీ నుంచి పిలుపు రాకపోవడంతో చివరకు చోడవరం నుంచి చేసేందుకు నిర్ణయించుకున్నారని సమాచారం.

# పార్టీ కోసం కష్టపడిన కష్టానికి ప్రతిఫలం లేదు

## - చీపురుపల్లి టికెట్ ఇవ్వకుండా మొండిచేయి చూపిన టీడీపీ
## - దయచేసి యువత రాజకీయాల్లోకి రావద్దు
## - మీ కలలను మధ్యలోనే చిదిమేస్తారు

**చీపురుపల్లి, మార్చి 30, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ టికెట్ల కేటాయింపులో అన్యాయానికి గురైన చీపురుపల్లి నియోజకవర్గ నేత కిమిడి నాగార్జున కంటతడి పెట్టుకున్నారు. కళ్లలో నుంచి తన్నుకొస్తున్న దుఖా?న్ని దిగమింగుకుంటూ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి భావోద్వేగంగా ప్రసంగించారు. చీపురుపల్లి టీడీపీ టికెట్ కళా వెంకటరావుకు అధిష్టానం కేటాయించిన విషయయం విదితమే. అక్కడి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని, తన ఉద్యోగ జీవితాన్ని సైతం వదులుకున్న నాగార్జున ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. శనివారం తనకు మద్దతు తెలిపేందుకు తన నివాసానికి వచ్చిన నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక్కసారిగా కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తాను ఒక్కటే కోరుకుంటున్నానని నాయకుల మాటలు విని యువత ఎవరూ రాజకీయాల్లోకి రావద్దని పిలుపునిచ్చారు. ఇక్కడ యువత ఆలోచనలు ఎవరికీ అవసరం లేదని, మీరు కలలుగంటున్న అభివృద్ధి అవసరం లేదు, సమాజాన్ని బాగు చేద్దామంటూ ఆ బాధ్యతను మీ భుజస్కంధాలపై వేసుకోవద్దని చెప్పారు. మీకు అవకాశం ఉంటే సోషల్ మీడియా ఫాలో అవ్వడం, ఏమేం జరుగుతున్నాయో కామెంట్లు పెట్టడం, ఎప్పుడో ఓ సారి ఊరికి రావడం దేనికైనా సహాయం అందించే కార్యక్రమాలు



చేయాలన్నారు. అంతాగానీ రాజకీయాల్లోకి వచ్చి జీవితాలను నాశనం చేసుకోవద్దని నాగార్జున అన్నారు. తన జీవితం నాశనమైందని, అందుకోసం ఎవరి మీద ఆరోపణలూ చేయనన్నారు. మొదటి నుంచి చంద్రబాబునాయుడు వెన్నంటే ఉన్నా, ఆయన ఏం చెబితే అది చేశా, నాకు తెలిసి నేను ఏ తప్పూ చేయలేదు, నా జీవితం మీరు చూపించిన ప్రేమాదరాభిమానాల వల్లే, అది మీరు చూపించకుండా ఉంటే నేను ఆ రోజు వెళ్లిపోయేవాడినేమో, మీరు చూపించకుండా ఉంటే ఇంత కష్టపడేవాడిని కాదేమో అంటూ నాగార్జున ఒక్కసారిగా కన్నీటిపర్యంతమయ్యారు. ఇది కూడా మంచికే జరిగిందని, తనకు ఇంత ప్రేమాభిమానాలు లభించాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాలుగు మండలాలు నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు,తాడ్డే సన్యాసి నాయుడు,సారేపాక సురేష్ బాబు,చనమాల మహేశ్వర రావు,ముల్లు రమణ,మహంతి అప్పలనాయుడు,రెడ్డి గోవింద,గవిడి నాగరాజు, మండల చంటి, అరతి సాహు, సంచాన సన్యాసి నాయుడు, నాలుగు మండలాలు సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి తెలుగుదేశంలోనికి ఎలా వచ్చావో చెప్పమంటావా?

## - మేము నోరువిప్పితే రోడ్లపై తిరగలేవు
## - మా అన్నయ్య చనిపోయినప్పుడు, కష్ట కాలంలో కింజరాపు కుటుంబం
## - మమ్మల్ని వదిలి వైసీపీకి ఎలా వెళ్లిపోయావు ?



**కొత్తూరు, మార్చి 30, మేజర్‌న్యూస్:** వైసీపీ నుంచి తెలుగుదేశం దేశం ఎలా చేరేవో, ఎందుకు వచ్చావో నాకుతెలియదా, నోరు విప్పితే రోడ్లపై తిరగగలవా అంటూ అంటూ దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడుతన పార్టీ కార్యాలయంలో కలసిన కొత్తూరు దేశం నేతల అన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మామిడి గోవిందరావు కు పాతపట్నం దేశం అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత , మండల మాజీ అధ్యక్షులు మాతల గాంధీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర రావు, వసప గ్రామానికి చెందిన న్యాయవాది వి సుధాకరరావు, మాజీ సర్పంచ్ లు ఆగతముడి మాధవ రావు, అసూరి ఆనందరావు, తమ అనుచరులు తో శనివారం నిమ్మాడ లో ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. మా అన్నయ్య ఎర్రంనాయుడు చనిపోయినప్పుడు మా కుటుంబం కష్టకాలం లో ఉన్న సమయంలో నీవు దేశం పార్టీ విడిచి వైసీపీ వెళ్ళిపోలేదా అని కలమట నిద్దేశించి కొత్తూరు నేతలు వద్ద అచ్చంనాయుడు అన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఎవరైననోరు అదుపులో ఉంచు కోవాలని నాయుడు అన్నట్లు తెలిసింది. టిక్కెట్లు ఎంపిక లో తన ప్రమేయం లేదని ఆరోపణలు చేసేటప్పుడు వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన కొత్తూరు నేతలు వద్ద అన్నట్లు సమాచారం. ఎంపిక అనేది పార్టీ అధినేత నిర్ణయం మేరకే జరిగిందని ఇందులో ఎవరి ప్రమేయం లేదని అన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ నిర్ణయం శిరోధార్యామని పార్టీ గుర్తు పై పోటీ చేస్తున్న మామిడి ని గెలిపించాలని కొత్తూరు నేతలకు తెలియ జేశారు. నియోజకవర్గం లోని ఐదు మండలాలకు సంభందించి నలుగురు సభ్యులు వంతున ఎన్నికల నిర్వహణ కమిటీలను నియమించారు. కొత్తూరు మండలానికి గెడ్డవలస కమలాకర రావు, మాతల గాంధీ, ఎద్దుదాసు నాయుడు, ఆగతముడి మాధవరావు లను నియమించారు. ప్రచార బాధ్యతలను అరుఓలు దశరద రావు అప్పగించారు. అచ్చంనాయుడ్ని కలసిన వారిలో ముగితి కృష్ణారావు, యాదవరాజు పెద్దిన అమర్నాద్ తదితరులువున్నారు.

# ఎన్నికల్లో ప్రచారాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి



**మాడుగుల, మార్చి 30, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీ చేయాలన్న సమావేశాలు నిర్వహించాలన్న 48 గంటల ముందుగా ముందస్తు అనుమతి తీసుకోవాలని మాడుగుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివి.సత్యవాణి అన్నారు. శనివారం ఉదయం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి గురించి ఎటువంటి సందేహాలు ఉన్న తమ కార్యాలయాన్ని సంప్రదించి తెలుసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల తహశీల్దార్ టి.సత్యనారాయణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వి.పూర్ణయ్య పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**రామభద్రపురం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు మండల కేంద్రంలోని కొట్టెక్కి మిర్తి వలస గ్రామం వద్ద తనిఖీలు నిర్వహించారు వాహనోచోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ టెస్టులు కూడా నిర్వహించారు ఇద్దరిపై కేసు నమోదు చేశారు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితమైన ప్రయాణానికి సహకరించాలని కోరారు ఇప్పటికే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు కూడా పాల్గొన్నారు.

## వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
### : డాక్టర్ అనిల్ కుమార్

**లక్కవరపుకోట, మార్చి 30, మేజర్‌న్యూస్:** వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ వచ్చే అవకాసము వున్నది. కనుక ప్రజలందరూ అప్రమత్తముగా వుండాలి అని ఎల్ కోట పీ ఎచ్ సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ సూచించారు ఎండలోఎక్కువ తిరిగితే వడదెబ్బ తగలవచ్చని అందుకే ఎండ తగల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం. చమట పట్టక పోవడంవణుకు పుట్టడము ఫిట్స్ రావడం పాక్షికముగా అపస్మారక స్థితి లోకి వెళ్ళడం వడదెబ్బ లక్షణాలు అని పై లక్షణాలు కనిపించినట్లు అయితే సమీపములో వున్న హెల్త్ వెల్నెస్ సెంటర్ లేదా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాని సంప్రదించవలెనని తెలిపారు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగర్తలు ఉ. 11.00 గం. ల నుండి సా. 4.00 గం. ల వరకు సాధ్యమైనంత వరకు ఆరుబయటకు వెళ్ళకుండా ఉండుట గొడుగు వాడుట తెలుపు రంగు లేదా పలుచని చేనేత వస్త్రములు ధరించుట తలకు టోపీ లేదా రుమాలు వాడుట మంచి నీరు అధికముగా తీసుకొనవలెనని సూచించారు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ సమీపములో వున్న హెల్త్ వెల్నెస్ సెంటర్ లేదా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో లబిస్తాయన ప్రజంలు వీటిని వినియాగించాలని అన్నారు.

## పది కిలోల గంజాయి వ్యక్తి అరెస్టు



**గొలుగొండ, మార్చి 30, మేజర్‌న్యూస్:** పది కిలోల గంజాయితో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై కృష్ణారావు తెలిపారు. ఎర్రన్నపాలెం చెక్ పోస్టు వద్ద శుక్రవారం సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్‌పై గంజాయిని తీసుకువస్తున్న తమిళ నాడు రాష్ట్రానికి చెందిన పి.పరమా న్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. గంజాయి, బైక్‌తో పాటు రూ.4వేల స్వాదీనం చేసుకునట్లు ఎస్సై తెలిపారు.

## ఓటు హక్కు వినియోగంపై పోలీసు కవాతు




**గొలుగొండ, మార్చి 30, మేజర్‌న్యూస్:** శనివారం గొలుగొండ మండలం గుండుపాల, చీడిగుమ్మల, ఎర్రవరం, జోగుంపేట గ్రామాల్లో రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును సజావుగా వినియోగించుకోవాలంటూ కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణారావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మోహన్‌తో పాటు 40 మంది ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపేట నూకాలమ్మ అమ్మవారి ఘటాలు ఊరేగింపు



**గొలుగొండ, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగంపేట శ్రీనూకాలమ్మ అమ్మవారి ఘటాలను శనివారం ఊరేగించారు. లింగంపేట అమ్మవారి దేవాలయం నుంచి ఊరేగింపుగా జోగుంపేట వరకు ఘటాలను తీసుకువెళ్లారు. గొలుగొండ మండల కేంద్రంలో అమ్మవారి ఘటాలను నీళు పోసి పూజలు చేశారు. కాగా ప్రతీ ఏటా కొత్త అమావాస్యకు 10 రోజుల పాటు శ్రీనూకాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా తీర్ధ మహోత్సవాలు ఘనంగా జంరగనున్నాయి.

## ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్న బేబినాయన
### మహిళలు పుష్పాంజలితో స్వాగతం

**బొబ్బిలి, మార్చి 30, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో గల 4వ వార్డులో తెలుగుదేశం–జనసేన–బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన గడప గడపకి వెళ్లి ప్రచారం చేస్తూ,ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది. ఈ మేరకు శనివారం ప్రచార కార్యక్రమంలో బేబినాయన తో పాటుగా,జనసేన పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ గిరడ.అప్పలస్వామి ,భారతీయ జనతా పార్టీ కన్వీనర్ శ్రీ మరిశర్ల.రామారావు నాయుడు,4వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి.పసుమర్తి.మణి ,కౌన్సిలర్ ప్రతినిధి పసుమర్తి.గౌరి, వార్డు ఇంచార్జులు నారంశెట్టి.మున్నా, మజ్జి.రామకృష్ణ, పిట్టల.రాజు, ఉంగరాల. అప్పలరాజు, దావాల.నాగ, పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పెన్షన్లు సంఘ అధ్యక్షుడు రౌతు.రామమూర్తి, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి.సత్యనారాయణ ,మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల. శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు,పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బర్లి.శ్రీదేవి,వాణిజ్య విభాగం అధ్యక్షులు సుంకరి.



సాయిరమేష్, జనసేన పార్టీ నాయకులు లంక.రమేష్ ,పెద్దింటి.మనోజ్ ,మున్సిపాలిటీలో గల ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్సు,క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇన్చార్జిలు,పట్టణ మరియు మండల స్థాయిలో గల ఎంపీటీసీలు, సర్పంచులు, తెలుగుదేశం–జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యావన్మంది కూడా పాల్గొనడం జరిగింది.

# మేము టీడీపీలోనే ఉంటాం

**మాకవరపాలెం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మేము టీడీపీలోనే ఉంటామని మాకవరపాలెం మండలం బూరుగుపాలెం పంచాయతీ రామారాయుడుపాలెం గ్రామస్థులు చెప్పారు. శనివారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌ను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది అయ్యన్నపాత్రుడు, తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. తామంతా అయ్యన్నపాత్రుడు గెలుపు కోసం పని చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి, ఉప సర్పంచ్ మేరపురెడ్డి అప్పలనాయుడు, 10వ మాజీ వార్డు మెంబర్ మేరపురెడ్డి అప్పలనాయుడు, రాజాన రమణ, ఇసంశెట్టి



పాండవులు, మేరపురెడ్డి ఎర్రినాయుడు, పండు అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నౌపడ లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**సంతబొమ్మాళి, మార్చి 30, మేజర్‌న్యూస్:** రాబోయే సార్వత్రిక ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రలకు ఎటాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛ గా తమ ఓటును వినియోగించుకోవచ్చని నౌపడ ఎస్సై కిషోర్ వర్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం నౌపడ వీధులలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ వర్మ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరా రు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగానే అనుమతి తీసపుకోవాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మెట్ట చందర్రావు, కానిస్టేబుల్ రాజు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



# తిరుగుబాటు నేత కలమట ఉధృత ప్రచారం

కొత్తూరు, మార్చి 30, మేజర్‌న్యూస్: దేశం టిక్కెట్ దక్కని సీనియర్ దేశం నేత మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అధిష్టానం పై తిరుగుబాటు బావుటా ఎగుర వేశారు. తన సత్తా ఏమిటో చూపిస్తానని నియోజకవర్గం లో ప్రచారం ప్రారంభించారు. కార్య కర్తలతో మాతల , నివగాం లలో కార్యకర్తల తో సమావేశం ఏర్పాటు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని గ్రామాలకు వెళ్లి తెలియజేస్తానని ప్రకటించారు. కార్యకర్తలు అండగా ఉంటే ఇండిపెండెంట్ గా పోటీచేస్తానని ప్రకటించారు.ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా మెలియాపుట్టి మండలంలో తన ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రెండో రోజు యల్ యన్ పేట మండలంలో శనివారం నిర్వహించిన తిరుగుబాటు ప్రచారాని కి మంచి స్పందన లభించింది.ఈ రెండు మండలాల్లో నిర్వహించిన ఊరేగింపులకు స్పందన రావడం తో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ



చేస్తారన్న నిర్ణయా నికి బలం చేకూర్చిందన్న సమాచారం వినపిస్తోంది. యల్ యన్ పేట ఊరేగింపు లో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## ఎల్ కోట మోడల్ కాలేజీలో
# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**లక్కవరపుకోట, మార్చి 30, మేజర్‌న్యూస్:** లక్కవరపు కోట మండల కేంద్రం లో గల ఆదర్శ మోడల్ కాలేజీ ల ఇంటర్ మోధటి సంవత్సరం లో ప్రవేశాలకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకష్ రావు తెలిపారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎంపీసీ, బైపీసీ ఎం ఈ సి సి ఈ సి సీట్ల లో ప్రవేశాలకు గాను ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాటశాలల్లో 10 వ తరగతి చదివి వుత్తీర్ణత సాధించిన వారు మర్చి 28 నుంచి మే 22 వరకు ఆన్ లైన్ లో దారకాస్తూ చేసుకోవాలన్నారు దారకాస్తూ ఫీజు ఓసి బి సి ఈ డబ్ల్యూ ఎస్ వారికీ 200 ఎస్ సి ఎస్ టి లకు 150 గా చెల్లించి దరకాస్తూ చేసుకోవాలన్నారు వీరికి 10 వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా రూల్ అఫ్ రెసెర్వెసన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామన్నారు.

# వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలి

## ఎస్. ఐ. రమేష్ పిలుపు

**తెర్లాం, మార్చి 30, మేజర్‌న్యూస్:** ప్రయాణించే వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలి అని ఎస్. ఐ. ఆర్.రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక అడ్డురోడు జంక్షన్ లో వాహన దారులు తోసమావేస మయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు లో భాగంగా ఎవరైనా నిభందనలు పాటించక పోతే అధనపు రుసుం తో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మితి మీరిన వేగంతో వాహనాలు నడప రాదన్నారు. అలాగే వాహనం నడిపే తప్పుడు సెల్ ఫోన్ వాడ రాదన్నారు. ఈ నిబంధనలు తు. చ. తప్ప కుండా పాటించాలని లేని



పక్షంలో కేసులు తప్ప వని మరోసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పోలీసులు వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం లపై పూర్తి అవగాహన ఉండాలి

## ఆర్వో కే హేమలత



**పార్వతిపురం రూరల్, మార్చి 30, మేజర్‌న్యూస్:** ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలని, ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్వో కే హేమలత అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పై ట్రైనింగ్ కార్యక్రమంలో వివిధ సూచనలు శనివారం ఆమె ఇచ్చారు. అక్కడే ఏర్పాటు చేసిన తాత్కా లిక స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్వతి పురం తహసీల్దార్ శ్రీ కె ఆనందరావు పాల్గొన్నారు.

# ఆరు మంచినీటి బోర్లకుమరమ్మతులు

**వంగర, మార్చి 30, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని శనివారం నాడు ఆరు మంచినీటి బోర్లకు మరమ్మతులు చేశారు. వంగర ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఇన్చార్జి ఆర్ డబ్ల్యు ఎస్ జైఇ శ్రీచరణ్ వేసవిని దృష్ట్యా మండలంలో పాడైన బోర్లు కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు బోరు మెకానిక్ లకు అదేశాలు జారీ చేశారు.దీంతో శనివారం నాడు మెట్టమగ్గూరు గ్రామంలో రెండు బోర్లు కు, ఎం.శీతారాంపురంలో గ్రామ పంచాయతీలో మూడు బోర్లు కు,శివ్వాం గ్రామంలో ఒక మంచినీటి బోరుకి మరమ్మతులు చేపట్టారు. బోర్లు మరమ్మ తులను ముగ్గురు బోరు మెకానిక్ లు రామకృష్ణ,కృపారావు, తదితరులు మరమ్మతులు చేపట్టారు.ఇంకనూ గ్రామాల్లో ఉన్నటువంటి బోర్లకు మరమ్మతులు చేపించి ఈ మండు వేసవిలో మంచినీటికి కోసం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలు గ్రామాల ప్రజలు ఎంపిడిఓ ను కోరుతున్నారు.



## ఎన్నికలు ప్రశాంతముగా జరిగేందుకు
# సహకరించాలి ఎస్.ఐ గోపాలరావు

**లక్కవరపుకోట, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండలంలో రానున్న రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి అని ఎల్ కోట ఎస్ ఐ గోపాలరావు విజ్ఞప్తి చేసారు శుక్రవారం రాత్రి మండలం లోని నీల కంఠాపురం గ్రామం లో అవగాహన సదస్సులో ఎస్ ఐ పాల్గొని మాట్లాడారు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఆకు హక్కను ఎటువంటి ప్రలోభాలకు భయాలకు లోబడ కుండా సద్వినియోగం చేసుకోవాలని ఏటువంటి గొడవలకు పాలుడొద్దని అలా గొడవలు ఘర్షణలకు దిగితే అరెస్టులు చేసి కేసులు నమోదు చేస్తామని ఎన్నికలు వస్తుంటాయి వెళుతుంటాయి అని అన్నదమ్ముల్లా కలిసి వుండ వలసిన గ్రామస్థులు ఎన్నికల వేళ గొడవలు పడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని సూచించారు ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి విద్యా ప్రమాణాలు పెరగాలి

**పార్వతీపురం, మార్చి 30, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం విస్తృతంగా పర్యటించారు. గుమ్మలక్ష్మీపురం జ.డ్పి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ పరిశీలించారు. గిరిశిఖర ప్రాంతాల్లో సైతం పర్యటించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించారు. తోట గ్రామం నుంచి బైక్ పై వొంద్రుబంగి గ్రామానికి చేరుకొని ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థిని ఇంటికి వెళ్ళి తల్లితండ్రులతో మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించగా పూర్తిస్థాయిలో క్లాస్ లు పూర్తి కాకపోవడాన్ని గుర్తించారు. పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ విషయంలో సైతం లోపాలు ఉన్నట్లు గుర్తించారు. జిల్లా విద్యా శాఖ అధికారికి, ప్రధాన ఉపాధ్యాయునికి డిజిటల్ క్లాస్ బోధించాలని అడిగారు. డిజిటల్ విధానంలో బోధించడంలో తటపటాయించడంతో ప్రశ్నించారు. బైజుస్, డిజిటల్ క్లాస్ రూమ్ నిర్వహినపై అవగాహన ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం వేల కోట్లు విద్యపై ఖర్చు చేస్తోందని, దాని ఫలితాలు అందుకోవడంలో సరైన శ్రద్ధ ఉండాలని ఆయన అన్నారు. అధికారులకు, ప్రధాన ఉపాధ్యాయులకు డిజిటల్ తరగతుల నిర్వహణపై అవగాహన లేకపోతే పర్యవేక్షణ ఏవిధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తమ పరిధిలో ప్రతి అంశాన్ని తీవ్రంగా పరిగణించి పర్యవేక్షణ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ విద్యా విలువలుగల విద్యార్థులు తయారు కావాలని ఆయన ఆదేశించారు. ప్రాథమిక స్థాయి నుండి ప్రామాణిక విద్య అందించడంలో విద్యా శాఖ అధికారులు శ్రద్ద వహించాలని అన్నారు. ప్రాథమిక స్థాయి విద్యా ప్రమాణాలు మెరుగు పడడం వల్ల విద్యార్థి



మానసిక ఆలోచన మారుతుందన్నారు. అత్యుత్తమ విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ స్పాట్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి మంజుల వీణ, జిల్లా విద్యాశాఖ అధికారి జి పగదాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కుటుంబాలకు
# టిడిపి అండగానే ఉంటాయి



**రామభద్రపురం, మార్చి 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు టిడిపి ఎప్పుడు అందగానే జిల్లా సమరత సేవా ఫౌం డేషన్ జిల్లా కన్వీనర్ బాదం పూడి నాగ రామలింగేశ్వర శర్మ తెలిపారు ఇటీవల బ్రా హ్మణ నాయకుడు సంతోష్ కుమార్ మరణంతో కుటుం బాన్ని తెలుగుదే శం పార్టీ ఆదుకుని 25000 రూపాయలు చెక్కును అందజేయడం హా రసనీయమని ఆయన అన్నారు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక గజపతిరాజు స్వయంగా ఆ చెక్కును అందజేయడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు ఈ సమావేశంలో వే ల్లంపల్లి శ్రీనివాస్ శర్మ కాలంకూరి బుచ్చిబాబు హర్షవర్ధనం బల్లేపల్లి శ్రీకాంత్ తే లకాపు రవి శర్మ పాల్గొన్నారు.

# ఏసిబి వలలో కాశీపట్నం పంచాయతీ కార్యదర్శి



**మక్కువ, మార్చి 30, మేజర్ న్యూస్:** మండలంలోని కాశీపట్నం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పెంట మురళి అవినీ తి నిరోధక శాఖకి లంచం తీసుకుం టుండగా శనివారం పట్టుబడినట్లు వారు తెలిపేరు. వివరా లు ఇలా వున్నాయి, కాశీపట్నం పంచాయతీ కార్యదర్శిని సాల్విన్ సర్టిఫికెట్ నిమిత్తం చీకటి ఘనపతి అనే వ్యక్తి సంప్రదించగా, ఆయన కొంత నగదును డిమాండ్ చేయగా, వెంటనే ఏసిబిని ఆశ్రయించడంతో విషయం తెలిసిన ఏసిబి అధికారులు అతను వద్ద నుంచి రూ 2600/- లంచం తీసుకుంటుండగా ఏసిబి సిబ్బందికి దొరికాడు. దీనిపై ఏసిబి డీయస్పి పి రామచంద్రరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి రిమాండుకు తరలించి కోర్టులో హాజరు పరుస్తామని తెలపడమైనది.

## ఎన్నికల నియమావళిని
# డీలర్లు విధిగా పాటించాలి



**తెర్లాం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మే నెల లో జరుగు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలల్లో డీలర్లు ఏ రాజకీయ పార్టీల తో పాల్గొన రాదని సివిల్ సప్లై సి. ఎస్. డి.టి. అల్లు సర్ణ లత ఆదేశించారు. శని వారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ అధికారి వారి ఆదెను సారం ఎన్నికల నియమావళి పాటిస్తూ ఎన్నికలకు దూరంగా ఉండాలి కాని మీ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మాత్రమే మీరు మీ స్థానంలో మీరు ఉండాలని ఆమె వెల్లడించారు. ఒకవేళ ఏ ఒక్కరూ ఈ నిబంధనలు పాటించకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రెండు నెలలు చాలా జాగ్రత్త గా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డీలర్ సంఘ అధ్యక్షుడు తెంటు సూర్య నారాయణ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ పలు గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

# బుచ్చయ్య అందరి వాడు



**పాలకొండ, మార్చి 30, మేజర్‌న్యూస్:** పాలకొండ డిప్యూటీ తహశీల్దారు బుచ్చియ్య చిన్న ఉద్యోగులతోపాటు, అధికారులకు విధి నిర్వహణలో సమన్వయంతో కూడిన నైపుణ్యాన్ని ప్రదర్శించి తన సామార్ధ్యను పెంచుకుని అందరివాడీగా గుర్తింపు పొందారని ఆర్డీవో వెంకటరమణ అన్నారు. శనివారం బుచ్చియ్య పదవీ విరమణ సందర్భంగా సభావేదికను ఏర్పాటు చేసి ఉద్యోగులందరూ సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బుచ్చియ్యకు ఉద్యోగ విరమణ మాత్రమే చేశారని, విధి నిర్వహణలో తోటి ఉద్యోగులకు ఎప్పుడు అవసరమొచ్చిన సేవలందించాలని కోరారు. తహశీల్దారు వరహాలు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా తాను ఇక్కడకు వచ్చిన కొద్ది రోజుల్లోనే.. నాకు భాగా సన్నిహితుడుగా మారిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులతోపాటు, ఏపీవో ఎన్జీవో సంఘం నాయకులు లిల్లీ పుష్పనాథం తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం నేను ఉన్నాను దేశం పార్టీ అభ్యర్థి శిరీష



**మందస, మార్చి 30, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం భోగాపురం గ్రామ పంచాయతీ లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషమ్మ గారిని ఎమ్మెల్యేగా గెలిపించాలని, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు గారిని ఎంపీగా గెలిపించి తద్వారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న,యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని మండల టీడీపీ అధ్యక్షులు భావన దుర్యోధన అన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పోలేటి ప్రభాకర్,రట్టి లింగరాజు,దేబాసిస్ పండా, బేసి గణపతి, బేసి ఈశ్వరరావు, అగ్గున్న తిరుపతి, పిన్నింటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# మరి కొద్ది రోజుల్లో ఏకతాటిపైకి వంగర తెలుగు దేశం నాయకులు



**వంగర, మార్చి 30, మేజర్‌న్యూస్:** మరి కొద్ది రోజుల్లో వంగర మండలంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అందరూ కలిసి ఏకతాటిపైకి వచ్చి రాజాం నియోజకవర్గ తెలుగు దేశం అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయటానికి నిర్ణయం తీసుకోవటానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది.ఇంతవరకూ మండలంలో తెలుగు దేశం పార్టీ వర్గాలతో కొట్టుమిట్టాడుతూ వస్తున్నారు.ఇంతవరకూ అనధికార పార్టీలో ఉంటూ ఎవరికి వారే అన్నట్లు వ్యవహ రిస్తూవచ్చారు.ప్రస్తుతం ముఖ్య నాయకులు రెండు మూడు రోజుల్లో ఈమేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులను ప్రకటించటం పూర్తి కావటంతో ఇక్కడ పార్టీ ముఖ్యులు ఏకతాటిపైకి రావటానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. దీంతో అందర్నీ ఏకం చేసి,చేయటానికి కొంతమంది రంగంలోకి దిగినట్లు తెలిసింది. దీంతో నియోజవర్గం లో తెలుగు దేశంపార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పెట్టుకోవటానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది.అందరూకలిసి ఈ మండలం వరకూ తెలుగు దేశం పార్టీకి మెజార్టీ ఇచ్చి తమ సత్తానుచాటుకోవాలని పట్టుదలతో పనిచేయటానికిసిద్ధపడుతూ ముందుకు (వచ్చి) వస్తున్నట్లు నట్లు సమాచారం. అందరూ కలసి కట్టుగా పమిచేసేటట్లు రాజాం నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కోండ్రు మురళీ ప్రత్యేక దృష్టిసారిస్తే,ఇక్కడ ముఖ్య నాయకులు మనస్ఫూర్తిగా పనిచేసి,వైసీపీ పార్టీ వ్యతిరేకతను ఓట్లు రూపంలో మలచు కొంటే ఇక్కడ నుంచి తెలుగు దేశం పార్టీ మంచి మెజార్టీ వస్తుందని పలువురు తెలుగు దేశం నాయకులు చర్చించుకోవడం కనిపిస్తుంది.మరి టిడిపి అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకొని అందర్నీ ఒకే దృష్టి తో చూసి పనిచేసేటట్లు చూడాలన్నది కొంతమంది టిడిపి అభిమానులు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇప్పటికే కోండ్రు మురళీమోహన్ రాజాం నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఓటర్లను ఆకట్టకు నేందుకు సర్వవిదా లుగా గ్రామాల్లో ఓటర్లును ఆకట్టు కొనే ప్రయత్నాలు చేస్తున్నారు.

# నిర్మాణం పూర్తి చేసుకున్న గుడివాడ తారు రోడ్డు

**రావికమతం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ పంచాయతీ కేంద్రానికి తారు రోడ్డు నిర్మాణం శనివారంతో పూర్తయింది. ఆర్ఇసి రోడ్ నుంచి గుడివాడ వరకు ఉన్న మట్టి రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధికి కోటి 17 లక్షల రూపాయలు నిధులుమంజూరు అయ్యాయి. కాంట్రాక్టర్ గ్యారెంటీ సకాలంలో ఇవ్వకపోవడంతో నిధులు మురిగిపోయేయి. ఎన్ఆర్ఈజీ ఎస్ నిధులు మంజూరు కావడంతో గత నెలలో రోడ్డు పనులు తిరిగి ప్రారంభం అయ్యాయి. శనివారంతో నిర్మాణపనులు పూర్తి కావడం గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తమ గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ పట్టించుకోలేదని పలువురు గ్రామస్థ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తమ గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# రూరల్ ప్రాంతంలో భరత్ ప్రచారానికి విశేష స్పందన

**అనకాపల్లి, మార్చి 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలంలోని మెట్టపాలెం, జగన్నాధపురం గ్రామలలో శనివారం అనకాపల్లి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి నన్ను, ఎంపీ అభ్యర్థిని బూడి ముత్యాల నాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. గడపగడపకు వెళ్తున్నప్పుడు స్వయంగా ప్రజలే మాకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అందుతున్నాయని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మిమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, గంగుపాం నాగేశ్వరరావు, నీలకంఠం సంతోషి లక్ష్మి, అమిటి ధనలక్ష్మి, స్థానిక వైస్సార్సీపీ నాయకులు రొంగలి వెంకటరమణ (కాసు), కొల్లి



నాయుడు బాబు, రొంగలి శ్రీనివాసరావు, రాంగలి వెంకటరమణ, అర్బి శ్రీనివాసరావు, తంగేటి యేసేబు, కర్రీ బుజ్జి, బోయిన శ్రీను, మొల్లీ నాయుడు, కర్రీ సర్వదేముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు కోసం ప్రజలు ప్రతిజ్ఞ

**తెర్లాం, మార్చి 30, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గంగన్న పాడు రాజయ్య పేట గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించెందుకు బొబ్బిలి సి. ఐ. తిరుమల రావు ప్రజలతో మమేకమై ప్రతిజ్ఞ చేయించారు. శనివారం రాత్రి ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు.అలాగే యువత రాజకీయాల్లోకి వచ్చి దురుసు తనంతో ప్రవర్తించ కూడదు అని అన్నారు. లేని పోని కక్షలు పెంచుకొని తగాదాలు పడకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక వేళ జెండా కట్టాలంటే ఆర్ ఓ ఆర్ అనుమతి తప్పనసరి అని అన్నారు. ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించా లన్నారు. పార్టీ విభేదాలకు పోకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ కలిసి కట్టుగా ఉంటామని మరల వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమంలో



వారితో పాటు ఎస్. ఐ. ఆర్.రమేష్ పోలీసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో జోనల్ అధికారులు అప్రమత్తం

## జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత

**పాడేరు, మార్చి 30, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను విజయవతంగా నిర్వహించడానికి సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. కలక్టరేట్ సమావేశం మందిరంలో పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం సెక్టోరల్ అధికారులకు ఎన్నికల ప్రక్రియపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు నిర్వహించవలసిన విధి విధానాలపై తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నికల సామగ్రి, ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల సిబ్బందిని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చవలసిన బాధ్యత సెక్టార్ అధికారులపైన ఉందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ అదనపు పోలీసు బలగాలను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగు నీటి సదుపాయాలు సమకూర్చాలన్నారు. పాడేరు రిటర్నింగ్ అధికారి భావన వశిస్ట్ మాట్లాడుతూ,



రిసెప్షన్ కేంద్రం మార్గం ఇరుకుగా ఉన్నందున పోలింగ్ అనంతర సామగ్రిని ప్రవేశ ద్వారం వరకు తీసుకు వచ్చి వెంటనే సంబంధిత వాహనాన్ని పార్కింగ్ ప్లేస్ కు తరలించాలని, సామగ్రి తీసుకోవటానికి ఏర్పాటు చేసిన కౌంటర్లలో దేనికి సంబంధించిన కౌంటర్లలో వాటిని అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిఆర్ఒ బి. పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలక్టర్లు వివిఎస్. శర్మ, పి. అంబేద్కర్, పాడేరు నియోజక వర్గం సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ లదే కీలక పాత్ర

### - 90 నిమిషాల ముందే మాక్ పోల్
### - ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలి

**శ్రీకాకుళం, మార్చి 30, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ కీలక పాత్ర, పిఓ ల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ అన్నారు. పిఓ గా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శనివారం 80ఫీట్ రోడ్ లో గల అనందమయి ఫంక్షన్ హాల్లో శ్రీకాకుళం నియోజకవర్గం సంబంధిత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్ పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లాకు సంబంధిచిన అన్ని నియోజకవర్గాల్లో పిఓలు, ఏపివోలకు వర్చువల్ శిక్షణ కార్యక్రమాలు జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ



శిక్షణా తరగతులకు అన్ని నియోజకవర్గాల పిఓలు, ఏపివోలు సంబంధిత నియోజకవర్గ కేంద్రాల్లో హాజరైయారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్ లో పివో దే పూర్తి అధికరమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండాలని సూచించారు. హెూం వోటింగ్ ఇంత వరకు జరగలేదు ఇదే ప్రథమం. ఎన్నికల నిర్వహణలో పలు మార్పులు జరిగాయి వాటికి సంబంధించి మార్గదర్శకాలు మాస్టర్ ట్రైనీస్ వివరిస్తారన్నారు.

## కాళ్ల పారాణి ఆరకముందే నవ వధువు మృతి

మక్కువ, మార్చి-30, మేజర్‌న్యూస్: మండలంలోని దబ్బగెడ్డ గ్రామంలో విషాదం, వివాహం జరిగిన కొన్ని గంటల వ్యధిలో వధువు అఖిల (20) మృతి చెందిన ఘటన దెబ్బగడ్డ గ్రామంలో చోటుచేసుకోవడంతో



విషాదఛాయలు అలుముకున్నాయి. పార్వతీపురంకు చెందిన వెత్స అఖిలకు దెబ్బగడ్డ గ్రామంకు చెందిన భాస్కరరావుకు శుక్రవారం రాత్రి 10 గంటలకు వివాహం జరిగింది..వివాహ అనంతరం నిద్రించిన వధువు అపస్మారక స్థితిలో ఉండడంతో కుటుంబ సభ్యులు మక్కువ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సలు చేసిన వైద్యులు ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో మెరుగైన చికిత్స కొరకు సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించమని సూచించారు..కుటుంబ సభ్యులు సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆమెను తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మార్గమధ్యలోనే చనిపోయిందని తెలియజేశారు...పోస్టుమార్టం నివేదికలో మరణానికి గల కారణలు తెలియజేస్తామన్నారు...ఇంట్లో శుభకార్యం జరిగిన కొన్ని గంటల్లోనే ఇలా జరగడంతో కుటుబసభ్యులలో విషాదం అలుముకుంది...

## నూతన ఆలయానికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి విరాళం



దేవరాపల్లి, మార్చి 30 మేజర్ న్యూస్ : వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు 20వేల రూపాయలు అందజేశారు. మండలంలోని ముసిడిపల్లి గ్రామ సమీపంలో జమ్మాదేవిపేట జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమిరెడ్డి గోవింద, సూర్యనారాయణ,సిరికి రమణ గంధం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి - కె కె రాజు

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ మార్చి 30 ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి కె.కె.రాజు అన్నారు ఈ మేరకు 26వ వార్డు చిన్నురు మసీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నాడు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది అయితే అంతకు మించి ఆంద్ర ప్రదేశ్ చరిత్రలో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అంజద్ భాషను నాలుగున్నర ఎళ్ల పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి నియమించడంతో పాటు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ముస్లిం మైనార్టీ కి చెందిన ఒక మహిళను నియమించిన ఘనత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి దని అదేవిధంగా 175 నియోజకవర్గాలలో చైర్మన్,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికలమండల అధ్యక్షులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు,26 వార్డ్ ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మి, కార్పొరేట్ర్ భర్కట్ ఆలీ, కన్వీనర్ బులుసు జగదీష్, మహమ్మద్ ఫారూకి,బి. కిరణ్, షేక్ బాబ్జి,రవిబాబు, శేషు,ముస్లిం పెద్దలు షేక్ నవాబ్, అబ్దుల్ మస్జీద్, ఎస్కే కాజా, బాబీజన్,మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### పార్వతీపురం వైకాపాలో

# మూల స్తంభాలు అలజంగి, జమ్మానలు

### - గత మెజారిటీ దాటి గెలుపుకు సమిష్టి కృషి
### - జగన్ ను సీఎం చేయడమే లక్ష్యంగా ముందడుగు
### - పార్టీ మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు



**పార్వతీపురం, మార్చి 30, మేజర్‌న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో ఆదరణ అభిమానం రెట్టింపు అయిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి విధానాలపై నమ్మకం పెరిగిందని మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఒకరు ఎమ్మెల్యేగా మరొకరు టిడ్కో చైర్మన్ గా వారికి అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించి అలజంగి జోగారావు, జమ్మన ప్రసన్నకుమార్ లు మూల స్తంభాలుగా నిలిచారని కితాబిచ్చారు. శనివారం సాయంత్రం వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు తూముల భాస్కరరావు లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ల పాలనలో కరోనా కష్టకాలాన్ని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని లెక్కచేయకుండా ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ సంక్షేమ, అభివృద్ధిని జోడెద్దులుగా ముందుకు తీసుకు పోయారని అన్నారు. ఆ క్రమంలోనే రానున్న ఎన్నికల్లో జోగారావు గెలుపుకు పూర్తి సహాయ సహకారాలు అందించి ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు. ఇటుక ఇటుక పేర్చి పార్టీని నిలబెట్టాం... జమ్మన.. నియోజకవర్గంలో ఇటిక ఇటుక పేర్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆవిర్భావం నుండి నిలబెట్టడం జరిగిందని పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిశా నిర్దేశంతో ఇతరత్రా ఆలోచనలకు తావు లేకుండా ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజకవర్గం నుండి మరోసారి గెలుపునకు సమిష్టి కృషితో ముందుకు పోతామని భరోసా ఇచ్చారు. జమ్మన ఆలోచనే శిరోధార్యం... అలజంగి. రానున్న ఎన్నికల్లో మరో మారు పార్వతిపురం గడ్డమీద వైయస్సార్సీపి జెండా ఎగరవేసి సీఎం జగన్ కు బహుమతిగా అందిస్తామని జమ్మన ప్రసన్నకు మార్ ఆలోచనే శిరోధార్యంగా సమిష్టి నాయకత్వం, కార్యకర్తల సహకారం తో శ్రేణులు అందరినీ కలుపుకొని పోయి గతం కంటే అధిక మెజార్టీ సాధి స్తామని ధీమా వ్యక్తం చేశారు. విపక్షాలు వైకాపా నాయకులను తాకాలంటే ముందుగా కార్యకర్తలను దాటాలని అంతటి పటిష్టమైన కార్యకర్తలు పార్టీలో ఉన్నారని అన్నారు. వారి సహకారంతో గెలుపు ధీమా వ్యక్తం చేశారు. అంతిమంగా జమ్మన అలజంగుల ఉమ్మడి నాయకత్వం బలపడి శ్రేణుల్లో జోష్ నింపిందని పలువురు హర్షం వ్యక్తం చేయడం కనిపించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోను గౌరీశ్వరి వాకాడ నాగేశ్వరరావు వైస్ చైర్మన్ ఇందుపూర్ గుణేశ్వరరావు నియోజకవర్గ పరిధిలోని పార్టీ అధ్యక్షులు ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్






**నర్సీపట్నం, మార్చి 30, మేజర్ న్యూస్ :** పాలీసెట్ -2024 కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఏప్రిల్ 1 నుండి నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి వి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసి, పాలీసెట్-2024 రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు 7993320634, 9494420962, 8106846727, 9912043417 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.